ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
16
ఆదివారం 7 జనవరి 2018






ఉష్ణోగ్రత । గరిష్ఠం 29.0 । కనిష్ఠం 15.0

పాలమూరు రైతు బజారులో రేగుపండ్లను అమ్మకానికి తెచ్చిన గాజులపేట మహిళలు

- రేగు పండ్లకు ప్రసిద్ధిగాంచిన గాజుల పేట
- సహజ సిద్ధమైన ఫలాలతో కాసులపంట
- ఉపాధి పొందుతున్న 100కుపైగా కుటుంబాలు
- రోజూ 100 నుంచి 150 గంపల పండ్లు విక్రయం
- ఏటా లక్షల రూపాయల వ్యాపారం
- తెలంగాణ, రాయలసీమ, కర్ణాటకలలో మంచి డిమాండ్

వార్త 8వ పేజీలో..

రేగులపేట



సండే స్పెషల్
SUNDAY SPECIAL

ఆ ఊరు రేగు పండ్లకు పెట్టింది పేరు. సహజ సిద్ధంగా లభించే అక్కడి పండ్ల రుచే వేరు. అందుకే వాటికి డిమాండ్ ఎక్కువ. ఆ ఊరే అడ్డాకుల మండలం గాజులపేట. అక్కడి రైతులే పొలం గట్లపై మొలిచిన రేగు చెట్లను పెంచి, తియ్యని పండ్లను అందిస్తున్నారు. వేల సంఖ్యలో ఉన్న ఈచెట్లపై ఆధారపడి వందలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. ఎక్కువ చెట్లు ఉన్న వారు గుత్తకు ఇస్తుండగా, తక్కువ చెట్లు ఉన్న వారు సొంతంగా మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. సీజన్‌లో ఏటా రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు వ్యాపారం జగుతున్న ఈ పండ్లపై 'ఆంధ్రజ్యోతి' ఆదివారం ప్రత్యేక కథనం..

- అడ్డాకుల






కుటుంబ అవసరాలు తీరుతాయి

పెండ్లయిన నాటి నుంచి మా పొలంలో ఉన్న చెట్ల నుంచి వచ్చిన రేగు పండ్లు అమ్ముతున్నా. పొలంలో 25 చెట్లు ఉన్నాయి. కాపును బట్టి రూ. 50వేల నుంచి రూ.80 వేల వరకు వస్తాయి. వాటితో ఇంటి అవసరాలు తీరుతాయి.

- క్యాతమని భీమమ్మ, గాజుపేట



మార్కెట్ ఏర్పాటు చేయాలి

తరతరాలుగా రేగు పండ్ల అమ్ముతున్నాం. మాచిన్న తనంలో ఊరూరు తిరిగి గింజలకు బదులుగా అమ్మేవారు. ఇప్పుడు ఊరోళ్లంతా పాల మూరుకు తీసుకెళ్తున్నారు. అక్కడ అమ్ముకోవాలంటే జాగలేదు. సీజన్ లో అమ్ముకోడానికి మార్కెట్‌లో కొంత స్థలాన్ని కేటాయించాలి.

- సత్యయ్య, గాజులపేట

చుట్టపు చూపు డాక్టర్లు

- స్థానికంగా ఉండని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, ట్యూటర్లు
- 11 గంటల తర్వాత కళాశాలకు..
- మధ్యాహ్నం 2 గంటలకే అద్దె కార్లో హైదరాబాద్‌కు పయనం
- రిజిస్టర్లలో సంతకాలు ఫోర్జరీ

14



జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల



నేడు ముత్యాల ముగ్గుల పోటీలు

- ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహణ
- జడ్పీ మైదానంలో 9:30 గంటలకు ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎస్పీ అనురాధ

3

వ్యక్తి దారుణ హత్య

- వివాహేతర సంబంధమే కారణం
- నిందితుడు, హతుడు ఇద్దరూ ప్రకాశం జిల్లా వాసులు

6

క్రీడల్లో రాణించాలి

- ప్రోత్సహించేందుకే అకాడమీలు
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- కేజీబీవీ జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

16

ఆంధ్రజ్యోతి
2
వర్తమానం
ఆదివారం 7
జనవరి 2018
www.andhrajyothy.com

సిఫారస్‌లు తిరస్కరించాలి



విద్యాసంస్థల్లో పది శాతం ఫీజుల పెంపు సిఫారస్ ప్రభుత్వం తిరస్కరించాలి. ఒకవైపు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెబుతున్న ప్రభుత్వం.. మరో వైపు ఫీజుల పెంపు నిర్ణయం తీసుకోవడం సరైంది కాదు.

- పల్లవి, గృహిణి, గద్వాల

ప్రభుత్వమే సముచిత నిర్ణయం తీసుకోవాలి



ఫీజుల భారం మోయలేక తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఒక వైపు ఆందోళన చేస్తుండగా మరోవైపు ప్రభుత్వం నియమించిన కమిటీ ఫీజుల పెంపు సిఫారస్ చేయడం శోచనీయం. వాస్తవ పరిస్థితిని గుర్తించి ప్రభుత్వమే సరైన నిర్ణయం తీసుకోవాలి.


- లక్ష్మి, గద్వాల



హల్‌చల్ చేసిన
తిరుపతిరావు కమిటీ



సౌకర్యాలపై దృష్టిపెట్టాలి



ప్రైవేటు విద్యాసంస్థల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం దృష్టి సారించాలి. ఫీజుల పెంపు నిర్ణయం సరికాదు. ఇప్పటికే ఫీజుల భారం మోయలేక తల్లిదండ్రులు అవస్థలు పడుతున్న విషయాన్ని పాలకులు గుర్తించాలి.

- బీ. కలీముల్లా, స్థానికుడు, గద్వాల

ఫీజుల పెంపు ప్రతిపాదన సరికాదు



ప్రైవేటు విద్యాసంస్థల్లో పది శాతం ఫీజులు పెంచాలంటూ వచ్చిన ప్రతిపాదన సరైంది కాదు. దీనిని ప్రభుత్వం తిరస్కరించాలి. ఇప్పటికే ఫీజుల భారం మోయలేక ఇబ్బంది పడుతున్నాం.


- గొంది శ్రీనివాసులు, కొండపల్లి

ఆగ్రహం తప్పదు



విద్యను వ్యాపారంగా మార్చేసిన ప్రైవేటు విద్యాసంస్థల ప్రోద్బలంతోనే ఫీజుల పెంపు ప్రతిపాదన ముందు కొచ్చింది. దీనిని తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తారు. ప్రభుత్వం గుడ్డిగా.. ఫీజుల పెంపునకు అనుమతిస్తే తల్లిదండ్రుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుంది.

- మురారి వీరేష్, సంగాల



- పది శాతం ఫీజులు పెంచుకోవచ్చని నివేదిక
- ఈయేడు పెంపు లేదంటూ ప్రభుత్వ ఉత్తర్వులు
- ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు
- హర్షం వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు

వనపర్తి విద్యావిభాగం, జనవరి 6 : తిరుపతిరావు కమిటీ నివేదిక కొద్దిరోజుల నుంచి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నోట వినపడుతున్న మాట. ప్రతి సంవత్సరం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పది శాతం ఫీజులు పెంచుకోవచ్చని ఈకమిటీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఇప్పటికే అడ్డగోలు ఫీజులు కట్టలేక అవస్థలు పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులపై కమిటీ ప్రతిపాదనతో మరింత భారం పడబోతుండటంతో వారు ఆందోళనకు గురయ్యారు. కమి టీ నివేదికను ప్రభుత్వం ఆమోదిస్తేనే ఫీజులు పెరుగుతాయి. ఈక్రమంలో విద్యాశాఖ ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీచేసింది. ప్రభుత్వం ఈసంవత్సరం ఫీజులను పెంచకూడదని ఆదేశాలు జారీచేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పాత ఫీజులను కొనసాగించాలన్నది. ఏదిఏమైనా వారం రోజులుగా తిరుపతిరావు కమిటీ నివేదన సామాన్యుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ప్రభుత్వం ఈకమిటీ నివేదికకు ఆమోదం తెలపకపోవడంతో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

ప్రైవేటు పాఠశాలలకు కొంతవరకు మేలు..



ప్రతిఏటా 10శాతం ఫీజులు పెంచడంతో చిన్న పాఠశాలలు అయినా మాలాంటి వారికి కొంతవరకు మేలు జరుగుతుంది. అం తేకాకుండా మా దగ్గర కూడా దాదాపు 20శాతం పిల్లలు ఫీజులు సరిగా కట్టని పేద విద్యార్థులు కూడా చదువుతుంటారు. అలాంటప్పుడు మాకు ఇబ్బందిగా ఉంటుంది.

- ప్రకాష్, ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, వనపర్తి

తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి



ప్రతి సంవత్సరం 10శాతం ఫీజులు పెంచుకోవచ్చని తిరుపతిరావు కమిటీ చెప్పడం దారుణం. ఆకమిటీని వెంటనే రద్దు చేయాలి. విద్యా సంస్థల్లో పనిచేసే సిబ్బంది జీతాలపై ఎటువంటి క్లారిటీ లేదు. సామాన్య ప్రజలకు పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చదవాలంటేనే భయపడుతున్నారు.

- పవన్‌కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయకార్యదర్శి, వనపర్తి

ఫీజులు పెంచడం ఆమోదయోగ్యమే..



ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి సంవత్సరం 10శాతం ఫీజులు పెంచుకోవచ్చని తిరుపతిరావు కమిటీ తెలపడం ఆమోదయోగ్యమే. ప్రతియేటా మేము కూడా టీచర్ల జీతాలను పెంచుతున్నాం. అంతేకాకుండా ఈయేడు ఫీజులు ఈ రకంగా ఉన్నాయని చెబితే అందులో కేవలం 60-70శాతం మాత్రమే ఫీజులు కడుతారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు మేలు జరుగుతుంది. పట్టణాలు, రూరల్ ఏరియాలో పాఠశాలలు నడిపే వారికి కాదు.

- శ్రీనివాస్‌గౌడ్, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు, వనపర్తి

పది ఫలితాలపై ప్రత్యేక దృష్టి

- చర్యలు చేపట్టిన విద్యాశాఖ
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- ప్రతి ఉపాధ్యాయుడు పది మంది విద్యార్థుల దత్తత
- ఫలితాలపై వచ్చే వారంలో హెచ్‌ఎంలతో సమావేశం



డీఈఓ కార్యాలయం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 6: పదిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కార్యాచరణ రూపొందించి, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యేలా విద్యాశాఖ అధికారి చర్యలు చేపట్టారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం గంట పాటు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. గత అక్టోబర్‌లోనే ఈ ప్రత్యేక తరగతులను ఆరంభించారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, కేజీబీవీ పాఠశాలల్లో వీటిని నిర్వహిస్తున్నారు. ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.45 నుంచి 5.30 వరకు అన్ని పాఠశాలల్లో సబ్జెక్టు వారీగా తరగతులను నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యావలంటీర్లు, పక్క పాఠశాలలో ఉన్న సబ్జెక్టు ఉపాధ్యాయులతో సిలబస్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ

జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకులాల్లో పది చదివే 20 వేలకు పైగా విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలకు హాజరవనున్నారు. వీరందరు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలకు మరో 75 రోజుల గడువు మాత్రమే ఉంది. సంక్రాంతి పండుగ సెలవులు పూర్తి అయ్యే సరికి సిలబస్ పూర్తి చేసి, సెలవుల తర్వాత రివిజన్ తరగతులు నిర్వహించేలా అధికారులు దృష్టి సారించారు. ప్రతి ఉపాధ్యాయుడు పది మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారి ఫర్ఫామ్‌మెన్స్ పెంచేలా చూడాలని డీఈఓ ఇప్పటికే హెచ్‌ఎంలకు, సబ్జెక్టు ఉపాధ్యాయులకు సూచించారు.

కాపీయింగ్ ప్రోత్సహించకుండా

పరీక్షల్లో కాపియింగ్ ఉండదని, ఈ విషయాన్ని ముందే తెలియజెప్పాలని, నిజాయితీతో నేర్చుకున్న విషయాలను పరీక్ష రాయించేలా విద్యార్థులను సిద్ధం చేయాలని డీఈఓ హెచ్‌ఎంలకు సూచించారు. గత ఏడాది కలెక్టర్ రొనాల్డ్‌రోస్ హెచ్‌ఎంలకు సమావేశం నిర్వహించి, పది పరీక్షలలో తక్కువ ఫలితాలు వచ్చినా సరేగాని కాపీయింగ్ మాత్రం ఎట్టి పరిస్థితిలో ప్రోత్సహించవద్దని ఆదేశించారు. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది కూడా పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహించేలా ముందు నుంచే చర్యలు తీసుకుంటున్నారు.

గణితంపై ప్రత్యేక దృష్టి

పదిలో గత ఏడాది ఎక్కువ మంది విద్యార్థులు గణితంలో ఫెయిల్ అయ్యారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది అలా జరుగకుండా జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్‌ఎం, గణితం ఉపాధ్యాయులతో పాఠశాలలు ప్రారంభం అయ్యాక సమావేశం అయ్యారు. విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేలా గణితం బోధించాలని సూచించారు. గణితంలో వందకు వంద శాతం ఫలితాలు సాధించేలా ఇప్పటి నుంచి జాగ్రత్త పడాలని సూచించారు.

కలెక్టర్ ఆదేశాలతో విద్యార్థులకు అల్పాహారం

ప్రత్యేక తరగతులు జరుగుతున్న సమయంలో జిల్లాలోని ప్రభుత్వ లోకల్‌బాడి, ఉన్నత పాఠశాలల పది విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడకుండా కలెక్టర్ ఆదేశాల మేరకు సాయంత్రం అల్పాహారం అందిస్తున్నారు. గత నెల మొదటి వారం అల్పాహారం ఇస్తున్నారు.

వచ్చే వారంలో హెచ్‌ఎంలతో సమావేశం



పది పరీక్షల గడువు సమీపిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం ఏర్పాటు చేస్తాం. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానించి, మెరుగైన ఫలితాల సాధనకు మరిన్ని సూచనలు తీసుకుంటాం. కలెక్టర్ ఆదేశాల మేరకు మెరుగైన ఫలితాల కోసం చర్యలు తీసుకుంటాం.

- సోమిరెడ్డి, డీఈఓ

సంక్షిప్తం

నేడు ముత్యాల ముగ్గుల పోటీలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 6: ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలకు(టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు) ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా పరిషత్ మైదానంలో ఈ పోటీలను నిర్వహిం చనున్నారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతాయి. విజేతలకు ప్రథ మ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు నగదును అం దించనున్నారు. కన్సోలేషన్ బహుమ తులు కూడా ఉంటాయి. సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఆంధ్రజ్యోతి -ఏబీఎన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.

పోటీల నిబంధనలు: పోటీల్లో మహిళలు, యువతులు చుక్కల ముగ్గులు వేయాల్సి ఉంటుంది. ముగ్గు, రంగులు, పూలు ఇతర సామగ్రిని వెంట తెచ్చుకోవాలి. ముగ్గుకు ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలో చెప్పగలగాలి. ముగ్గు వేసేందుకు రెండు గంటల సమయం ఉంటుంది. ముగ్గులను చేతితోనే వేయాలి. ఎలాంటి సామగ్రి ఉపయోగిం చరాదు. గొబ్బెమ్మలు, బతుకమ్మలు అమర్చుకునే అవకాశం ఉంది. మిగతా అలంకరణ వస్తువులు అమర్చకూడదు. వాడినా ముగ్గుకే ప్రాధాన్యం ఉంటుంది. ఇందులో ప్రథమ బహుమతి సాధించిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు.

● ఇప్పటి వరకు ఫోన్ ద్వారా పేర్లు నమోదు చేసుకున్న వారితో పాటు, పేర్లు నమోదు చేసుకోని వారూ పోటీల్లో పాల్గొనవచ్చు.

ముఖ్య అతిథిగా ఎస్పీ: పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.బి.అనురాధ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇందుకు స్పాన్సర్ హెచ్ డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ ఏ.పృథ్వీరాజ్(కళ్యాణి ఫౌండేషన్) సహకారం అందిస్తున్నారు.



సమావేశానికి హాజరైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎర్రశేఖర్

రాష్ట్ర కమిటీ సమావేశానికి జిల్లా నేతలు

- రాజధానిలోని టీడీపీ కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకుల మీటింగ్
- పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు ఎర్ర శేఖర్, రావుల, దయాకర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 6: హైదరాబాద్‌లోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి జిల్లా నుంచి నేతలు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఎర్రశేఖర్, రాష్ట్ర నాయకులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, గరికపాటి మోహన్ రావుతో పాటు పలువురు హాజరయ్యారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 18 నుంచి నిర్వహించే ఊరూర తెలుగుదేశం, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈ సమావేశాన్ని నిర్వహించారని జిల్లా అధ్యక్షుడు ఎర్ర శేఖర్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజలకు చేరువలో ఉండి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

వైద్య రంగంలో హోమియోపతికి విశిష్ట స్థానం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- జిల్లా కేంద్రంలో పాజిటివ్ హోమియోపతి క్లీనిక్ ప్రారంభం



క్లీనిక్‌ను ప్రారంభించి, మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి6: ప్రాచీన వైద్యంతో పాటు ప్రస్తుతం ఉన్న వైద్య రంగంలో హోమియోపతికి విశిష్టమైన స్థానం ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శెట్టి కాంప్లెక్స్‌లో శనివారం పాజిటివ్ హోమియో క్లీనిక్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం పని ఒత్తిడి, ఆహారపు అలవాట్ల వలన అనారోగ్యాలకు, వివిధ రకాల జబ్బులకు గురవుతున్నారని తెలిపారు. ప్రాచీన వైద్యమైన హోమియోపతికి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధులను నయం చేసే శక్తి ఉందన్నారు. అందుకే ప్రస్తుత కాలంలో చాలా మంది ఈ వైద్యంపై మొగ్గు చూపుతున్నారన్నారు. ఎన్నో దీర్ఘకాల వ్యాధులకు ఇందులో చికిత్స ఉందన్నారు. ఎలాంటి సర్జరీలు లేకుండా కేవలం మందులతోనే వ్యాధులను నయం చేస్తారని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ పాజిటివ్ హోమియో కేర్ క్లీనిక్‌లను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రాధాఅమర్, తెలంగాణ సీనియర్ జర్నలిస్టు సత్యనారాయణ, పాజిటివ్ హోమియోపతి క్లీనిక్ సంస్థల యాజమాన్యం డా. ఏ.ఎం రెడ్డి, డా. సృజన, తదితరులు పాల్గొన్నారు.

25లోగా రికార్డుల కరెక్షన్ పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 6: భూ ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన రెవెన్యూ రికార్డుల కరెక్షన్స ను ఈనెల 25లోగా పూర్తి చేయాలని మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ ఆదేశించారు. శనివారం ఆమె అన్ని జిల్లాల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంపై సమీక్షించారు. పహనీలు 1- 03ల కాపీ లపై ప్రతి కాపీపై వీఆర్ఓ టామ్ లీడర్, తహసీల్దార్ సంతకం తప్పనిసరన్నారు.ఆ తర్వాతే రికార్డులను స్కాన్ చేయాలన్నారు.దీని వల్ల రికార్డుల ట్యాంపరింగ్ జరగదని సూచించారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వొద్దన్నారు. కాన్ఫరెన్సలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీ విభాగం సూపరింటెండెంట్ రమేష్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఎంసీఏ
బాలాజీ	2 కంట్రీస్
వెంకటాద్రి	ఒక్క క్షణం
వెంకటేశ్వర గోల్డ్	హలో
మహేశ్వరి	సాగర కన్యలు
శ్రీకృష్ణ	టైగర్ జిందాహై

కూరగాయల ధరలు



టమాట	8	క్యాప్సికమ్	40
వంకాయ	20	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బిర్నీస్	32
బెండ	40	బీట్‌రూట్	36
బీరకాయ	50	చామగడ్డ	40
కాకరకాయ	40	ఆలుగడ్డ	14
చౌళకాయ	40	కీరదోస	30
క్యాబేజి	30	ఉల్లిగడ్డ	40
క్యారెట్	44	చింతకాయ	40

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

పోలీస్ అధికారుల నెంబర్లు

డీఎస్పీ	9440795719
రూరల్ సీఐ	9440795705
వన్ టౌన్ సీఐ	9440795706
టూటౌన్ సీఐ	9440795707
ట్రాఫిక్ సీఐ	9440795717
రూరల్ ఎస్సై	9440795708
వన్ టౌన్ ఎస్సై	9440795704
టూటౌన్ ఎస్సై	9493548986
రైల్వే ఎస్సై	9440627522

అయోధ్యనగర్‌లో అయ్యప్పపూజ

రాజేంద్రనగర్: అయోధ్యనగర్‌లో ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ కోట్ల కిషోర్‌రెడ్డి నివాసంలో శనివారం పడిపూజ నిర్వహించారు. రఘుపతి శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు శ్రీనివాస్ గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ మహమూద్‌అలీ, నాయకులు గున్న మనోహర్, సురెందర్‌రెడ్డి, బండ్లగేరి శ్యామ్, మున్నూరు రవి, తిరుపతి, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై దాడి - ఇద్దరిపై కేసు

మహబూబ్‌నగర్ క్రైం,జనవరి 6 : మహబూబ్‌నగర్ సమీపంలోని ఎదిరలో రూరల్ పోలీసులు బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. ఎస్సై ఖాజాఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడులలో గ్రామానికి చెందిన చంద్రాకాంత్ రెడ్డి, కుమ్మరి చిన్నయ్యల వద్ద 88 మద్యం సీసాలను స్వాదీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్‌లైన్ లో
చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలి

- రోడ్డు, పెద్ద కాల్వలో చెత్తను వేస్తున్న స్థానికులు
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న మెకానిక్‌లు

బండమీదిపల్లి, (వీరన్నపేట) జనవరి 6: పట్టణంలోని నర్తకి టాకీస్ పక్కన ఉన్న పెద్దకాలువ, మోటార్‌లైన్ పరిసర ప్రాంతాల్లో చెత్తడబ్బాలను ఏర్పాటు చేయాలని మెకానిక్‌లు కోరుతున్నారు. చెత్తడబ్బాలు లేక పోవడంతో భవనాలపై నుంచే గృహిణిలు చెత్తను రోడ్డుపైన పడవేస్తున్నారని, దీంతో చెత్తషాపులోకి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు వెళ్లేటప్పుడు చెత్త, చెల్లాచెదురై దుర్వాసన వస్తోందని మెకానిక్‌లు వాపోతున్నారు. పలుమార్లు మున్సిపాలిటీ సిబ్బందికి చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. అలాగే మోటార్‌లైన్ గుండా వెళ్తున్న పెద్దకాల్వను ఎవరూ కూడా శుభ్రపరచడం లేదని, చెత్తాను నేరుగా కాల్వలోకి పడవేస్తుండడంతో దుర్వాసన వస్తోందంటున్నారు. వర్షాకాలం అయితే నీరు షాపులోకి వస్తుందని వాపోతున్నారు. సాయంత్రం విపరీతమైన దోమల బెడద ఉంటుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం



మున్సిపాలిటీ అధికారులు పనులు వసూలు చేస్తున్నారు గానీ పనులు మాత్రం చేయడం లేదు. కనీసం సిబ్బంది పరిసరాలను శుభ్రపరిచారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు. చెత్త డబ్బాలను ఏర్పాటు చేయరు. మున్సిపల్ సిబ్బంది మా బాధను అర్థం చేసుకొని చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

– శ్రీనివాసులు, స్థానిక మెకానిక్



చెత్తడబ్బా లేక పోవడంతో రోడ్డుపైనే పడేసిన చెత్త

పద్మశాలీలను ఆదుకోవాలి

- రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలి
- సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి
- జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్ నియామకం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జి.యాదగిరి

పాలమూరు, జనవరి 6 : పద్మశాలీలను రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోశిక యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో పద్మశాలీలు చాలా వెనుకబడి ఉండడం బాధాకరమన్నారు. ఇతర రాష్ట్రాలలో పోలిస్తే తెలంగాణలోనే అధికంగా వెనుకబాటు ఉందన్నారు. ఇకనైన అందరు ఏకమై రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలన్నారు. పద్మశాలీ సంఘానికి రూ. 500 కోట్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన దివంగత మాజీ ఎమ్మెల్యే పులివీరన్న, మాజీ ఎంపిలు డి. విఠల్‌రావు, రుమాండ్ల రాంచంద్రయ్య సమాజానికి అందించిన సేవలు విశిష్టమైనవన్నారు. అనంతరం జిల్లా కమిటీని ప్రకటించారు. సమావేశంలో పులిరాజు, పొబ్బతి రవి, మధు, భాను, కన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్

పద్మశాలి సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడిగా డి.ప్రవీణ్‌కుమార్ నియమితులైయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వి.రవీందర్, సంయుక్త కార్యదర్శిగా మాకం రాంమోహన్ , ప్రచార కార్యదర్శిగా చిక్కా వెంకట రమణలను నియమించినట్లు సంఘం నేతలు తెలిపారు.

ప్రభుత్వ భూమి కాపాడమంటే
కేసు పెడతారా..?

- దళిత సంఘాల నాయకుల ఆవేదన

పాలమూరు, జనవరి 6 : మున్సిపల్ పరిధిలోని ఏనుగొండ శివారులోని సర్వేనెంబర్ 247, 250లో ఎస్సీ కార్పొరేషన్ భూమిని కాపాడమని కార్పోరేషన్ ఈడీని కోరితే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బోయపల్లి నరసింహులుపై కేసు పెట్టడడం విడ్డూరంగా ఉందని దళిత సంఘాల నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో దళిత నాయకులు బోయపల్లి నరసింహులు, కావలి కృష్ణయ్యల బృందం నిరసన చేపట్టింది. అయితే 30 యాక్టు అమలులో ఉందని, నాయకులను పోలీసులు అరెస్టు చేసి టూటౌన్ పోలీస్‌స్టేషన్ కు తరలించారు. తరలించారు.దాంతో జె.బాలరాజు, ఎల్.రమేష్, మంత్రి నరసింహా, గోపాల్, ఎరుకల శేఖర్,ఎస్.బాలరాజు, బాలరాజు, యాంకి రమేష్, ఎ.రాజు, రామస్వామి, యాదగిరి, టి.అంజయ్య, పి.రాములు, ఎల్.రాజు, పి.లక్ష్మయ్య, బ్యాగరి వెంకటస్వామి స్టేషన్ కు వెళ్లి మద్దతు పలికారు. నాయకులను మధ్యాహ్నం పోలీసులు విడుదల చేసిన అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ భూములను కాపాడమని కోరితే ఈడీ మాపై కేసు పెట్టారని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత మాది... దానిపై పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

17న ఆశ కార్యకర్తల సమ్మె

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి6: దేశవ్యాప్తంగా వివిధ పథకాల వర్కర్స్ సమ్మెలో భాగంగా ఈనెల 17న జిల్లాకేంద్రంలో ఆశకార్యకర్తల సమ్మె నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షురాలు యాదమ్మ, గౌరవాధ్యక్షుడు నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 18వేలు వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటీ, పెన్షన్ తదితర సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెలో ఆశవర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎన్ టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 6: పట్టణంలోని ఎన్ టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 18నుంచి 65 ఏళ్ల వయస్సు గల వారు ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయొచ్చన్నారు. విద్యార్థినులు ఇప్పటి నుంచే రక్తదానం చేయడం అవర్చుకోవాలని, అదే రోజు మొక్క నాటాలన్నారు. మన జిల్లాలో తలెసెమియా వ్యాధి పిల్లలు 172మంది ఉన్నారని, వారికి జీవిత కాలం రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు మానవత దృక్పథంతో రక్తదానం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మెన్ లయన్ డాక్టర్ ఎ. నటరాజ్, వైస్ చైర్మెన్ డాక్టర్ శ్యాముల్, కోశాధికారి జగపతిరావు, మెంబర్లు డాక్టర్ ప్రతిభ, డాక్టర్ మంజుల, జనార్దన్ , కళాశాల ప్రిన్సపాల్ బి.బి జైనాబ్, డాక్టర్ మెర్సివసంత, డాక్టర్ ఉమేరసయిద్, మంజుల, పుష్పలత, రాజేందర్, హెల్త్ సెక్రటరీ రజని, రెడ్‌క్రాస్ డా. నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థికి సర్టిఫికెట్లు అందిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ హుండీ లెక్కింపు

మిడ్జిల్, జనవరి 6: మండలంలోని వెలుగొమ్ముల లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల ముగింపు అనంతరం స్వామి హుండీని శనివారం ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్‌గౌడ్, కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం నాటినుంచి లెక్కింపు వరకు రూ.10,200 ఆదాయం వచ్చినట్లు నాగేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకారమందించాలని నాగేశ్వర్‌గౌడ్ కోరారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు మోహన్‌రెడ్డి, సాయిలు, లక్ష్మారెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, శంకరయ్య, దత్తాత్రేయులు, జైపాల్‌రెడ్డి, వెంకటయ్య, జంగారెడ్డి, పరమేశ్వర్‌గౌడ్, బాల్‌రెడ్డి, రాజుగౌడ్, సాయిరాంరెడ్డి, శ్రీకర్, భానుశర్మ తదితరులున్నారు.

సంక్షిప్తంగా..

నేడు సకలదేవతల దేవాలయం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

జడ్చర్ల, జనవరి 6: బాదేపల్లి పట్టణంలోని సకలదేవతల దేవాలయం ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు, ధర్మకర్త పాలాదిలక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానద్వారం ముందుభాగంలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు, యువతులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

రాయితీ ట్రాక్టర్లకు దరఖాస్తుల ఆహ్వానం

జడ్చర్ల, జనవరి 6: వ్యవసాయశాఖ వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రాయితీపై పంపిణీ చేసే ట్రాక్టర్ల కోసం జడ్చర్ల మండలంలోని రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి నిషాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10లోగా మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని కోరారు.

దంత వైద్య శిబిరం విజయవంతం

జడ్చర్ల, జనవరి 6: పట్టణంలోని రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎస్వీఎస్ దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన దంతవైద్య శిబిరం విజయవంతమైంది. పాఠశాలలోని 105 మంది విద్యార్థులను పరీక్షించి, టూత్‌బ్రష్, టూత్‌పేస్ట్‌లను అందించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు చిత్తనూరిఈశ్వర్, శ్రీరాం, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మలీల, హెచ్ఎం మహేశ్వర్, కృష్ణయ్య తదితరులున్నారు.

యూనియన్ మహాసభలకు తరలి వెళ్లిన నగర పంచాయతీ సిబ్బంది

జడ్చర్ల, జనవరి 6: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభలకు శనివారం బాదేపల్లి నగర పంచాయతీ కార్మికులు, యూనియన్ జడ్చర్ల ప్రధానకార్యదర్శి వెంకటేష్, అధ్యక్షుడు చంద్రయ్యల ఆధ్వర్యంలో శ్రీనివాసులు, కేశవులు, భారతి, లక్ష్మమ్మ, యాదమ్మ, అలివేలుతో పాటు సుమారు 70మంది తరలివెళ్లారు.

'బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతి ఇవ్వొద్దు'

జడ్చర్ల, జనవరి 6: పట్టణంలోని బంగారుమైసమ్మ దేవాలయం, ప్రైవేట్ విద్యాసంస్థలకు అతిసమీపంలో నెలకొల్పే బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతి ఇవ్వొద్దంటూ శనివారం జడ్చర్ల ఎక్సైజ్ సీఐ ఖాలీద్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. నిబంధనలకు విరుద్ధంగా బార్ అండ్ రెస్టారెంట్‌ను నెలకొల్పుతున్నారని, అనుమతి ఇవ్వకుండా నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలంటూ నాయకులు జంగయ్యతో పాటు, దగ్గులబాల్‌రాజ్, వినోద్, యాదయ్య, ప్రశాంత్‌గౌడ్, శ్రీశైలం, రవి, యాదయ్య తదితరులు వినతిపత్రంలో కోరారు.

శాశ్వత పరిష్కారం కోసమే

భూరికార్డుల ప్రక్షాళన

- గ్రామసభల్లో తహసీల్దార్లు
- భూపట్టాదారులకు 1బీ పత్రాల అందజేత

మిడ్జిల్, జనవరి 6: భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా గ్రామాల్లో భూరికార్డుల ప్రక్షాళనను చేపట్టామని తహసీల్దార్ పాండునాయక్ తెలిపారు. శనివారం మండలంలోని కొత్తపల్లిలో భూరికార్డుల ప్రక్షాళన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పాండునాయక్ మాట్లాడారు. భూరికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్ విధానం అత్యంత పారదర్శకంగా, సరళంగా ఉండేవిధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులందరు భూరికార్డుల ప్రక్షాళనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన భూపట్టాదారులకు 1బీ పట్టాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శివప్రసాద్, సర్పంచ్ అనురాధసుదర్శన్‌రెడ్డి, డీటీ మాధవి, వీఆర్వోలు విష్ణుకుమార్, ఖాద్రీలతో పాటు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



రాజాపూర్ మండలం దొండ్లపల్లిలో సరిచేసిన రికార్డు పత్రాలు అందిస్తున్న తహసీల్దార్ నర్సింగ్‌రావు



మిడ్జిల్ మండలం కొత్తపల్లిలో భూరికార్డుల ప్రక్షాళన సభలో లబ్ధిదారులకు 1బీ పట్టాలను అందిస్తున్న తహసీల్దార్

'భూరికార్డులను సరిచేసుకొని పత్రాలు పొందండి'

రాజాపూర్, జనవరి 6: మండలంలోని ప్రతి ఒక్కరైతు తమ భూరికార్డులలో ఎలాంటి తప్పులు ఉన్నా వెంటనే రెవెన్యూ సిబ్బందిని కలిసి సమస్యలను సరిచేసుకోవాలని తహసీల్దార్ నర్సింగ్‌రావు తెలిపారు. శనివారం దొండ్లపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. భూరికార్డుల ప్రక్షాళనలో సరిచేసిన రికార్డులను గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు 1బీ పత్రాలను అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ యాదయ్య, గ్రామ ఉపసర్పంచు లింగమ్మ, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



నవాబ్‌పేట మండలం అమ్మాపూర్‌లో మాట్లాడుతున్న ఉప తహసీల్దార్

కొనసాగుతున్న భూరికార్డుల ప్రక్షాళన

నవాబ్‌పేట, జనవరి 6: మండలంలోని అమ్మాపూర్‌లో తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశానుసారం శనివారం ఉప తహసీల్దార్ ఆజమ్‌అలీ గ్రామంలో భూరికార్డుల ప్రక్షాళనను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు అంతయ్య తదితరులున్నారు.

సినిమా సమాచారం

జడ్చర్ల	
వెంకటరమణ :	మాతంగి
దేవి :	అమేజింగ్
రాఘవేంద్ర :	సారథి
శ్రీనివాస :	ఎంసీఏ

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవాబ్‌పేట, జనవరి 6: మండలంలోని యన్మనగండ్ల ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం హన్మంతురావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి భూమిపూజ

బాలానగర్, జనవరి 6: మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం సమీపంలో ఎంపీపీ భాగ్యమ్మ నూతనంగా నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. షాద్‌నగర్ వరల్డ్ విజన్ సంస్థ రూ.9.50 లక్షలు, ఎంపీపీ నిధులు రూ.1.50 లక్షలు భవన నిర్మాణానికి కేటాయించినట్లు ఎంపీపీ వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతి దాసురాంనాయక్, నాయకులు వెంకటాచారి, గోకుల్ నర్సింహులు, కిరణ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, గండ్లప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

'రజక సంఘం బహిరంగ సభకు తరలిరండి'

రాజాపూర్, జనవరి 6: మండల కేంద్రంతో పాటు, పరిధిలోని గ్రామాలకు చెందిన రజక కులస్తులు ఆదివారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహిస్తున్న రజక సంఘం బహిరంగ సభకు తరలిరావాలని సంఘం మండల అధ్యక్షుడు దండు శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో దండు వెంకటయ్య, డబ్బవెంకటయ్య, బిక్షపతి, శివలింగం, రవి, రాకేష్, రామకృష్ణ, శ్రీకాంత్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆరెకటిక సంఘం కమిటీ ఎన్నిక

రాజాపూర్, జనవరి 6: మండలంలోని రంగారెడ్డిగూడలో శనివారం ఆరెకటిక మండల అధ్యక్షుడు కిషన్‌జీ ఆధ్వర్యంలో రంగారెడ్డిగూడ ఆరెకటిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గ్రామ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావు, గౌరవ అధ్యక్షునిగా రంగాజీ, ప్రధాన కార్యదర్శిగా శేఖర్, ఉపాధ్యక్షులుగా నరేందర్, మహేష్, కార్యదర్శులుగా నరేందర్, బాల్‌రాజ్, ప్రచార కార్యదర్శిగా మహేష్, కోశాధికారిగా నాగరాజు, మహిళా సభ్యులుగా జయరాజు, జయశ్రీలతో పాటు మరికొందరిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మహేశ్వర్‌జీ, రాజు, శేఖర్, రాజు, నర్సింగ్‌రావు, యాదిలాల్ తదితరులున్నారు.

కొనసాగుతున్న ధర్నా

నవాబ్‌పేట, జనవరి 6: మండలంలోని మరికల్‌ను మండల కేంద్రంగా చేయాలని కోరుతూ శనివారం చేపట్టిన ధర్నా 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మల్లాపూర్, మరికల్, సొకల్‌పల్లి గ్రామాల నాయకులు రహదారిపై బైఠాయించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, వెంకటేష్, రాంమోహన్ శర్మ, చిన్నయ్య, కృష్ణయ్య, శ్రీను, రాములు తదితరులున్నారు.

ఈనెల 9, 10 తేదీల్లో పాలాది మాణిక్యప్రభు మెమోరియల్

జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

జడ్చర్ల, జనవరి 6: జడ్చర్ల గ్రామపంచాయతీ కావేరమ్మపేటలో ఈనెల 9, 10వ తేదీల్లో పాలాది మాణిక్యప్రభు మెమోరియల్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పాలాది రామ్మోహన్ వెల్లడించారు. జడ్చర్లలోని ఓ ఫైనాన్స్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా నుంచి క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చని, క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటుచేస్తామని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేల నగదు అందిస్తామని వివరించారు. ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నాగిరెడ్డి, నాగరాజు, ఇర్ఫాన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

'రేవంత్‌పై విమర్శలు తగవు'

మిడ్జిల్, జనవరి 6: కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డిని కళాకారుడైన సాయిచంద్ విమర్శించడం సరైందికాదని, కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించే ముందు స్థాయిని తెలుసుకొని మాట్లాడాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి సాయిలు, కార్యదర్శి సంపత్‌కుమార్, నియోజకవర్గ మీడియాసెల్ ఇన్‌చార్జి గోస్‌లు తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. నేడు ప్రెస్‌మీట్‌లకే పరిమితమైన కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తల్లిపాలు తాగి ద్రోహం చేసినట్లేనని మండిపడ్డారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు జహంగీర్, శంకర్, రవీందర్, అశోక్, చెన్నకేశవులు ఉన్నారు.

కేజీబీవీ తనిఖీ

నవాబ్‌పేట, జనవరి 6: కస్తూర్బాగాంధీ పాఠశాలను శనివారం రాష్ట్ర పరిశీలకుడు కృష్ణమోహన్, జిల్లా పరిశీలకుడు కృష్ణయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినుల చదువు, త్రీఆర్, వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆ తర్వాత వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విద్యార్థులు చేరుకోవాలని సూచించారు. పరిశీలకుల వెంట స్థానిక ఉపాధ్యాయులు ఉన్నారు.



కేజీబీవీలో రికార్డులు పరిశీలిస్తున్న పరిశీలకులు

కాకర్లపాడులో తాగునీటి గోస

నవాబ్‌పేట, జనవరి 6: మండలంలోని కాకర్లపాడులో తాగునీటి ఎద్దడి నెలకొంది. బోరుబావుల్లో సరిపడా నీరు రాకపోవడంతో గ్రామస్థులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామ సర్పంచు ట్యాంకర్ ద్వారా గ్రామస్థులకు నీటిని సరఫరా చేస్తున్నారు. కొత్తగా బోర్లు వేసినా నీరు రాకపోవడంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. వాటర్‌ట్యాంకు వస్తేనే గ్రామస్థులకు తాగునీరు వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నీటి సమస్యను గుర్తించి అధికారులు కొత్త బోర్లు వేయించాలని వారు కోరుతున్నారు.



ట్యాంకర్ నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్థులు

నారాయణపేట టౌన్

నలుగురికి రిమాండ్

నారాయణపేట, జనవరి 6: దామరగిద్ద మండలం ఒత్తుగుండ్ల వద్ద డిసెంబర్ 30న కలెక్టర్ గన్‌మెన్లు, కేజీవీల్స్ ట్రాక్టర్ డ్రైవర్ రైతు మధ్య జరిగిన ఘర్షణతో గ్రామస్థులు, కుటుంబీకులు ఆందోళన చేసిన ఘటనలో నలుగురు రైతులను శనివారం పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. పేట సీఐ రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కలెక్టర్ గన్‌మెన్లపై దాడి చేయడం, అక్రమంగా నిర్బంధించి బెదిరింపులకు పాల్పడడం, దామరగిద్ద ఎస్ఐపై తిరగబడి కేజీవీల్స్‌ను రోడ్డుపై నడిపినందుకు శివ వీరారెడ్డి, రఘువీర్, ధర్మ వీరా రెడ్డి, హన్మంతులపై కేసు నమోదు చేశారు.

సంక్షిప్త వార్తలు

విరసం మహాసభల
వాల్‌పోస్టర్ విడుదల



నారాయణపేట, జనవరి 6: విప్లవ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో మహబూబ్‌నగర్ క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే విప్లవ రచయితల సంఘం రాష్ట్ర 26వ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విరసం సిటీ యూనిట్ సభ్యుడు సూర్యచంద్ర, ప్రజా కళామండలి సభ్యుడు రమేష్, చైతన్య మహిళ సంఘం సభ్యురాలు శ్రీదేవి, విరసం మహబూబ్ నగర్ సభ్యురాలు హైమావతి, తరుణ్, టీపీఎఫ్ విక్రమ్, బాలప్పలు పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగే కార్యక్రమానికి పీడిత ప్రజలు, మేధావులు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, సంస్కృతిక సంఘాలు, యువత, విప్లవ రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు చంటి, రామకృష్ణ, సాయిలు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూం
ఇళ్లు మంజూరు చేయాలి



సమస్యలు తెలుసుకుంటున్న సాగర్

నారాయణపేట రూరల్, జనవరి 6: అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయాలని టీమాస్ రాష్ట్ర నాయకుడు టి.సాగర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బీసీ, బాపూనగర్ కాలనీల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. అర్హులకు డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వీధికుళాయిలకు పించన్ మంజూరు చేయాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు బాల్‌రాం, వెంకటేష్, సూర్యకాంత్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెలవులతో నిలిచిన హాకా కొనుగోళ్లు

- ఐదు రోజులే సాగిన వైనం
- మార్కెట్ యార్డు ఓపెన్
- ప్లాట్‌ఫాంపై నిండిన కంది బస్తాలు
- మార్కెట్, హాకా సిబ్బందితో వాదించిన రైతులు



పేట యార్డు ఓపెన్ షెడ్‌లో నిండుకు పోయిన హాకా కొనుగోళ్ల కంది బస్తాలు

నారాయణపేట, జనవరి 6: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం హాకా కొనుగోళ్లకు బ్రేక్ పడింది. వారంలో ఐదురోజులు మాత్రమే హాకా కొనుగోళ్లు చేస్తుండగా శనివారం పేపర్‌వర్క్‌లో సిబ్బంది నిమగ్నం కావడం, ఆదివారం సెలవు కావడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయి. విషయం తెలియని ఇతర గ్రామాల రైతులు ధాన్యం బస్తాలతో శనివారం యార్డుకు వచ్చారు. ఈ సందర్భంగా మద్దూర్ మండల రైతులు



రసీదుల కోసం
బారులుదీరిన రైతుల బారులు

మార్కెట్ కార్యాలయంలోని సూపర్ వైజర్ భారతి, హాకా సిబ్బంది ఉమాపతితో వాగ్వివాదానికి దిగారు. ముందస్తుగా ఎందుకు ప్రకటించలేదని మండిపడ్డారు. ధాన్యం తీసుకు రావడం వలన బస్తాలను గోదాం బైట వేసుకొని తామే కాపలా ఉంటామని చెప్పుకు రావడంతో అందుకు మార్కెట్ సిబ్బంది సమ్మతించడంతో రైతులు శాంతించారు. యార్డుకు ధాన్యం పెద్దఎత్తున రావడంతో శుక్రవారం అర్ధరాత్రి వరకు ఓపెన్ షెడ్ యార్డుల్లో హాకా కాంటాలు కొనసాగాయి. ఉదయం హాకా ఇన్‌చార్జి మూర్తి, సిబ్బంది రాత్రి కొంత మంది రైతులకు ఇవ్వని రశీదులను ఇచ్చేలా చర్యలు తీసుకోవడంతో బారులు తీశారు. యార్డులో హాకా కొనుగోళ్ల బస్తాలు నిండుకు పోయాయి. 7,600 క్వింటాళ్ల హాకా కందిని కొనుగోలు చేయగా 4వేల క్వింటాళ్లు లారీల ద్వారా జడ్చర్లకు తరలించారు. 3,600 కింటాళ్ల ధాన్యం బస్తాలు తరలించాల్సి ఉంది. ఖాళీ గన్నీ బ్యాగుల లారీ రావడంతో రైతు విశ్రాంతి భవనంలో శనివారం వాటిని భద్రపరిచారు. ఇప్పటి వరకు 43వేల ఖాళీ గన్నీ బ్యాగులు పేట యార్డుకు హాకా కొనుగోళ్ల కోసం వచ్చాయి. 700 మంది రైతులతో 7,600 క్వింటాళ్ల కంది ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ.5450కి కొనుగోలు చేశారు. కానీ ఏఒక్క రైతు ఖాతాలో డబ్బులు జమ కాలేదు. ఈ విషయమై ఆంధ్రజ్యోతి హాకా మేనేజర్ మూర్తిని ప్రశ్నించగా సోమవారం నుంచి రైతుల ఖాతాలో డబ్బు జమ చేస్తామన్నారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా రెడ్ డే



ఎర్ర దుస్తువులతో విద్యార్థులు

నారాయణపేట, జనవరి 6: రెడ్ డేను పురస్కరించుకొని శనివారం స్థానిక నారాయణ హైస్కూల్ విద్యార్థులు రెడ్ దుస్తువులను ధరించారు. ఎర్ర దుస్తువులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సాంస్కతి కార్యక్రమం అలరించింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత భరత్ కుమార్, భరత్ కుమార్, రామిరెడ్డి, అంబాదాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్‌పై అవగాహన

నారాయణపేట, జనవరి 6: స్థానిక హంసవాహిని ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం పోలింగ్‌పై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, గుర్తులు, బ్యాలెట్ పత్రాలపై ఓటింగ్ వేసే విధానం, బ్యాలెట్ బ్యాక్సుల్లో బ్యాలెట్ పత్రాలు వేసే విధానంపై వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అనంత్ రెడ్డి, హెచ్ ఎం శ్రీనివాస్, సొసైటి కార్యదర్శి రాజేష్, సంతోష్, సుజాత, శ్రీలత, రాధిక, బబిత, అనిల్, నర్సిములు పాల్గొన్నారు.

పేట మున్సిపాలిటీకి డిజిటల్ కీ

నారాయణపేట, జనవరి 6: మున్సిపాలిటి పరిధిలో రూ.2కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి ఆన్ లైన్ లో టెండర్ల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ విషయమై శనివారం మున్సిపల్ కమిషనర్ సురేష్, ఇంజనీయర్ మహేష్‌లకు డిజిటల్ కీలు వచ్చాయి. ఇదివరకు టెండర్.ఇ.ప్రోక్రిమెంట్.ఇన్ పేరిట ఆన్ లైన్ లో అభివృద్ధి పనుల టెండర్ల దాఖలు చేసేందుకు వీలుండేది. రెండు నెలల క్రితం టెండర్.తెలంగాణ.జీవి.ఇన్ లో ఆన్ లైన్ ద్వారా టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ కొత్త విధానానికి సంబంధించిన డిజిటల్ కీలు స్థానిక మున్సిపల్ కమిషనర్, ఇంజనీయర్‌కు అందడంలో జాప్యం జరగడంతో దాదాపు 2 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ఆన్ లైన్ షెడ్యూల్ ఆహ్వానం కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎట్టకేలకు డిజిటల్ కీ రావడంతో ఈ కొత్త వైబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్ లో అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియకు మార్గం సుగమమైంది. కాగా మున్సిపాలిటీలో పేపర్ రహిత ఆన్ లైన్ సేవల కోసం మూడె నెలల క్రితం మున్సిపాలిటీ రెగ్యూలర్ సిబ్బంది తొమ్మిది మంది డిజిటల్ కీల కోసం సీడీఎంఏకు దరఖాస్తు చేసుకోగా వారందరికీ డిజిటల్ కీలు లభ్యం అయ్యాయి.

రేపు వివేకానంద
నాటక ప్రదర్శన

నారాయణపేట, జనవరి 6: రాజారాం పసారి, పాండురంగం శెట్టి స్మారకార్థం పాలమూరు స్వరలహరి కల్చరల్ అకాడమీ సభ్యులతో సోమవారం సాయంత్రం 6గంటలకు స్థానిక పీజీశెట్టి ఫంక్షన్ హాల్‌లో వివేకానందం నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వండి

నారాయణపేట, జనవరి 6: మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డులో వేసిన బోరుకు పైపులైను కనెక్షన్ ఇచ్చి 12వ వార్డుకు తాగునీటి సరఫరాను మెరుగు పరచాలని వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో మైనార్టీ సభ్యులు శనివారం కమీషనర్ సురేష్‌కు వినతిపత్రం అందించారు.

భారీగా ధాన్యం తరలింపు

నారాయణపేట జనవరి 6: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం కంది, వరిని విక్రయించేందుకు పరిసర గ్రామాల రైతులు భారీగా తరలివచ్చారు. కంది 428 క్వింటాళ్ల వేరుశనగ 15 క్వింటాళ్ళ, వరి హంస 2 క్వింటాళ్లు వచ్చాయి. వరి సోనా 43 క్వింటాళ్ల రైతులు తీసుకొచ్చారు.

ముంచుకొస్తున్న గడువు

- నలుగురు బిల్ కలెక్టర్ల స్థానంలో ఇద్దరే విధుల నిర్వహణ
- బకాయిలు రూ.2.70 కోట్లు

నారాయణపేట, జనవరి 6: నారాయణపేట మున్సిపాలిటిలో ఇంటి పన్నుల వసూళ్ల సమయం ముంచుకొస్తోంది. మార్చిలోగా వసూళ్లు పూర్తి చేయాల్సి ఉంది. బిల్ కలెక్టర్ల కొరతతో పేరుకు పోయిన పన్నులు సిబ్బందికి సవాలుగానే మారింది. ఎలాగైనా సరే వంద శాతం మార్చిలోపు పన్నులను రాబట్టేందుకు స్పెషల్ డ్రైవ్‌తో ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలనే లక్ష్యంతో కమిషనర్ సురేష్ కసరత్తులు చేస్తున్నారు. సిబ్బందితో సమీక్ష సమావేశాలను నిర్వహించారు.

మున్సిపాలిటీలో నలుగురు బిల్ కలెక్టర్లు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరే విధులు నిర్వహిస్తున్నారు. దీనికితోడు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. జూనియర్ అసిస్టెంట్ బి.రమేష్ అదనపు బాధ్యతలు చేపట్టారు.

మున్సిపాలిటీలో 8,869 నివాసాలు, వాణిజ్య సమూదాయాలు ఉన్నాయి. 2017- 18 ఆర్థిక సంవత్సరానికి రూ.3.01 కోట్ల పన్నుల వసూలు కావాల్సి ఉంది. ఇప్పటివరకు కేవలం రూ.30లక్షలు మాత్రమే వసూలు చేశారు. రూ.2.70 కోట్లు పన్నులను రాబట్టాల్సి ఉంది. మున్సిపాలిటీని ఐదు రెవెన్యూ జోన్లుగా విభజించి ఐదు హ్యాండ్ మేషిన్లు కూడా వసూళ్ల కోసం సిద్ధంగా ఉంచారు. మొదటి జోన్ కు బిల్ కలెక్టర్ టి.రమేష్, సహాయకుడిగా ప్రదీప్, 3వ జోన్ కు బిల్ కలెక్టర్‌గా దంగు భగవాన్, సహాయకుడిగా పయాజ్‌లు వ్యవహరిస్తున్నారు. 2వ జోన్ కు బోర్ ఆపరేటర్ అల్తాఫ్, అసిస్టెంట్‌గా అనిల్ కుమార్‌ను నియమించారు. 4, 5 జోన్లకు పదవీ విరమణ పొందిన బిల్ కలెక్టర్ రాంచందర్ ఈ మార్చి వరకు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తో పాటు కమిషనర్ కోరినా తనకు మోకాళ్ల నొప్పులతో రాలేక పోతున్నట్లు చెప్పినట్లు తెలిసింది. దీంతో ఈ రెండు జోన్లకు ఎవరిని బిల్ కలెక్టర్లుగా నియమించి పన్నులు రాబట్టాలనేది అధికారులు తర్జనభర్జన పడుతున్నారు.

ఉన్న సిబ్బందితోనే స్పెషల్ డ్రైవ్



ఉన్న సిబ్బందిలోనే వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం. సిబ్బందితో పాటు అవసరమైతే తాను కూడా పన్ను వసూళ్లకు వెళతా. సిబ్బంది కొరత ఉందని సాకు చూపకుండా ఉన్న వారితోనే పన్నులను రాబట్టడతాం.
సురేష్, కమిషనర్, నారాయణపేట

మహబూబ్‌నగర్ సిటీ

దేవరకద్ర బస్టాండ్ ఆధునికీకరణకు రూ. 5 లక్షలు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 6: దేవరకద్ర ఆర్టీసీ బస్టాండ్‌లో ఆధునికీకరణ పనులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మరో రూ. 5 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించారు. గతంలో రూ. 10 లక్షలు ఇచ్చినందుకు శనివారం మహబూబ్‌నగర్ డీఎం రాజ్ గోపాల్ రావు, టీఎంయూ జిల్లా అధ్యక్షుడు కేశర్ రెడ్డి ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో సన్మానించారు.


ఎమ్మెల్యేకు బొకేను ఇస్తున్న ఆర్టీసీ అధికారులు

జనాకర్షణ పథకాలతో
ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ
- వీరన్నపేట ఏరియా మహాసభ విజయవంతం

వీరన్నపేట(పాలమూరు), జనవరి 6 : పాలకులు జనాకర్షణ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మభ్య పెట్టడం మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ హితవు పలికారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లవుతున్న దేశంలోని పేదల జీవితాల్లో ఆశించిన మార్పురాలేదన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వీరన్నపేట సీపీఐ శాఖ మహాసభను నిర్వహించారు. పార్టీ జెండాను ఏరియా కార్యదర్శి ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఆశించిన స్థాయిలో సమాజంలో మార్పురావటం లేదన్నారు. ప్రజలే దేవుళ్లు అంటారు.. ప్రజలకు ఎన్నోమంచి పనులు చేస్తామని ఎన్నికల సమయంలో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని గాలికి వదిలేస్తారన్నారు. 25ఏళ్ల నూతన ఆర్థిక విధానాల అమలు అనుభవం దేశ సంపద మరింత కేంద్రీకరణ లెక్కలే చెబుతున్నాయని చెప్పారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. వీరన్నపేట శాఖ కార్యదర్శిగా కనికె బాలస్వామి, సహాయ కార్యదర్శులుగా లక్ష్మణ్, బస్వరాజ్, సభ్యులుగా జగదీష్, వెంకట్రాములు, ఎ.బాలరాజు, శంకర్, బాల్‌పేట, బస్వరాజ్, శ్రీశైలం, శివకుమార్, వెంకటేష్, అంజనేయులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు మాకం రాంమ్మోహన్, పి.సురేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ కార్యదర్శి కె.రామకృష్ణ

దివ్యాంగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 6: పోటీపరీక్షలకు శిక్షణ పొందుతున్న దివ్యాంగులకు కోచింగ్ ఫీజు మంజూరు చేసే నిమిత్తం తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. 40 శాతం, ఆపైన వైకల్యంగల దివ్యాంగులు సదరం సర్టిఫికెటు, సంబంధిత పోస్టుకు అవసరమైన అకడమిక్ అర్హతలు కలిగిన వారు, కుటుంబం ఆదాయం రూ.2లక్షలు లోబడి ఉండి, 18 నుంచి 54 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈనెల 20లోగా దరఖాస్తులు సంబంధిత శాఖకు చేరేలా పంపాలని, దరఖాస్తు ఫారాల కోసం సంస్థ వెబ్‌సైట్‌ని సంప్రదించాలని సూచించారు.

చీఫ్ సెక్రెటరీని కలిసిన పీఆర్‌టీయూ నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 6: ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి, జిల్లాకు చెందిన పీఆర్‌టీయూ నాయకులు చీఫ్ సెక్రెటరీని కలిసి విన్నవించినట్లు అధ్యక్ష కార్యదర్శులు గట్టు వెంకట్‌రెడ్డి, నారాయణగౌడ్‌లు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలను చీఫ్ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్ళినట్లు వారు వెల్లడించారు. నేతలు సర్వోత్తమ్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, గోపాల్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

- టీ-మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ చంద్రకాంత్
- సామాజిక సర్వేలో భాగంగా చిన్నదర్పల్లిలో పర్యటన

పాలమూరు, జనవరి 6: పట్టణంలోని దళితవాడల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీ-మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ బి. చంద్రకాంత్ డిమాండ్ చేశారు. శనివారం టీ-మాస్ సామాజిక సర్వేలో భాగంగా చిన్నదర్పల్లిలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాలువలను నిర్మించకపోవటంతో ఈగలు, దోమలు, పందులకు నిలయంగా మారి రోగాలు ప్రబలుతున్నాయని తెలిపారు. దళిత వాడలను అభివృద్ధి చేస్తామని పాలకులు చెబుతున్నారే కాని ఆచరణలో మాత్రం విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక పర్యటనలో నాయకులు ఆదివిష్ణు, ఎస్.బాలరాజు, చెన్నకేశవులు, బీమమ్మ, విక్రంసింగ్, సుజాత, మంగ, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.


చిన్నదర్పల్లి(33వ వార్డు)దళిత వాడలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

- డీఈఓ సోమిరెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 6: ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసి పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని డీఈఓ సోమిరెడ్డి అన్నారు. శనివారం డీఈఓ కార్యాలయంలో ఎంఈఓలు, క్లస్టర్ హెడ్మాస్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెరుగైన విద్యను అందించేందుకు హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు రివ్యూ నిర్వహించాలని సూచించారు. పిల్లలు ఏ అంశంలో వెనుక బాటుగా ఉన్నారో గుర్తించి చర్చించాలని సూచించారు. ఇంటర్నెట్ ఉపయోగించి మారుతున్న కాలానికి అనుగుణంగా వారికి అర్థమయ్యే విధంగా కొత్త విషయాలను తెలియజేస్తాలని సూచించారు. సీసీయూ విధానం చాలా బాగుందన్నారు. అయితే ప్రాథమిక పాఠశాల విద్యార్థుల నుంచి మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో సెక్టోరియల్ అధికారులు హేమచంద్రుడు, చంద్రశేఖర్, పాఠశాలల పరిశీలన రాష్ట్ర బృందం సభ్యులు నరేష్, మదుసుదన్, పనీయొద్దిన్, వేణుగోపాల్, కృష్ణమోహన్, రతంగపాండురెడ్డి, కత్యానాయక్‌తో పాటు ఎంఈఓలు, క్లస్టర్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఈఓ.సోమిరెడ్డి

సంక్షిప్త వార్తలు

ఎరుకల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 6: తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం కలెక్టరేట్ లో కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. రమణయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, గొల్లపల్లి రాము, గౌర వాధ్యక్షుడు ఎన్. జములన్న, కృష్ణ, కుమార్, వెంకటేష్,జానకమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

నేడు చాకలి పోరుగర్జన

పాలమూరు, జనవరి 6: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో చాకలి పోరు గర్జన బహిరంగసభను ఆదివారం నిర్వహిస్తున్నట్లు రజక అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షుడు వై.పురుషోత్తం తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో శ్రీను,బుచ్చన్న, సాయిలు, ఆంజనేయులు, సురేష్, చంద్రమౌళి, నగేష్, మహేష్, రాఘవేందర్, రమేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మాలల ఐక్యవేదిక

పాలమూరు, జనవరి 6: ఎస్సీ వర్గీకరణ కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకుపోవద్దని జాతీయ మాలల ఐక్యవేదిక మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు చింతల వెంకటేశ్వర్ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాలల ప్రతినిధి బృందం ఈ విషయాన్ని కలెక్టర్‌కు తెలిపింది. కలెక్టర్‌ను కలిసిన వారిలో కంచిమి లక్ష్మణ్,యాదయ్య, డబ్బరాములు తదితరలున్నారు.

నేడు ఆర్ట్ ఆఫ్‌లివింగ్‌చే సుదర్శన క్రియ

పాలమూరు, జనవరి 6 : ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 12 తేదీ వరకు సుదర్శన క్రియ నేర్పించనున్నట్లు మాస్టర్ నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6నుంచి 9గంటల వరకు, సాయంత్రం 6నుంచి 9గంటల వరకు జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్(భగీరథ కాలనీ)లో శిక్షణ ఉంటుందన్నారు. బీపీ, షుగర్, గుండె జబ్బులు, పక్షవాతం, మైగ్రేయిన్ , గ్యాస్ట్రిక్ మరెన్నో వ్యాధులను సుదర్శనక్రియతో అరికట్టవచ్చని ఆయన తెలిపారు.

ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తుల గడువు పొడిగింపు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి6: జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ , ఇతర పాఠశాలల్లో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31 వరకు గడువు పొడిగించినట్లు డీటీడబ్ల్యూఓ విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అరుణ్‌సాగర్ అవార్డు గ్రహీతకు సన్మానం

రాజేంద్రనగర్, జనవరి 6: అరుణ్‌సాగర్ అవార్డు గ్రహీత నరేంద్రచారిని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సత్కరించారు. శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో నరేంద్రచారిని సత్కరించి కలెక్టర్ అభినందించారు.

'పోరాటంతోనే హక్కులు సాధ్యం'

పాలమూరు, జనవరి 6: కార్మికులు పోరాటాలు చేయడంతోనే హక్కులు సాధించుకోవచ్చని తెలంగాణ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఖమర్అలీ అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న మహాసభలకు శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్మికులు అధికసంఖ్యలో తరలివెళ్లారు.

ప్రభుత్వాధికారులకు రక్షణ కల్పించాలి

- కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగ జేఏసీ నేతలు

రాజేంద్రనగర్, జనవరి 6: విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ అధికారులు కొందరు అకారణంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఉద్యోగ జేఏసీ నేతలు కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, లేదంటే విధులు నిర్వర్తించడం సాధ్యం కాదన్నారు. ఒక ప్రహరీ గోడ విషయంలో సోషల్ వెల్ఫేర్ అధికారికి ఓ వ్యక్తి ఫోన్ చేసి ఇష్టానుసారంగా దుర్భాషలాడారని బెదిరింపులకు పాల్పడ్డారని, వెంటనే అతడిపై చర్యలు తీసుకొని ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. అధికారులను ఈ రకమైన భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు రామకృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, బక్కశ్రీను, చంద్రానాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలకు జియో ట్యాగింగ్ చేయాలి

- సమీక్ష సమావేశంలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, కలెక్టరేట్, జనవరి 6: హరితహారం పథకంలో భాగంగా గతేడాది నాటిన మొక్కలన్నింటికీ జియోట్యాగింగ్ తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పథకంపై శనివారం వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. హరితహారంలో నాటిన మొక్కల జియోట్యాగింగ్‌పై ప్రతిశాఖ నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈయేడాది కార్యక్రమానికి శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ నమోదుతో జియోట్యాగింగ్ సులభపుతుందని, ఈవిధానాన్ని అన్నిశాఖలు అలవర్చుకోవాలని సూచించారు. సమీక్షలో జిల్లా అటవీశాఖాధికారి గంగారెడ్డి, డీఈవో సోమిరెడ్డి, డీటీవో మమత, హార్టికల్చర్ డీడీ సరోజినీదేవి, వ్యవసాయాధికారి సుచరిత, శారదాప్రియదర్శిని, డీపీఆర్వో పాండురంగారావు, డీపీవో వెంకటేశ్వర్లు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

బీటీరోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

రాజేంద్రనగర్, జనవరి 6: పట్టణంలోని రాజేంద్రనగర్‌లో నూతనంగా నిర్మించిన బీటీరోడ్డుని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ శనివారం పరిశీలించారు. నాణ్యతపై అధికారులతో చర్చించారు. ప్రతిగల్లీలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతున్నామని, ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, ఇన్ చార్జి కమిషనర్ రాంచందర్, కౌన్సిలర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం సమావేశం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 6 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం సమావేశాన్ని ఆదివారం ఉదయం 11గంటలకు బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలన్న,శివకుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఉమ్మడి జిల్లా బాధ్యులందరు హాజరుకావాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

దేవరకద్ర

కురుమూర్తిస్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే

చిన్నచింతకుంట, జనవరి 6: మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో గల కురుమూర్తి వెంకటేశ్వరస్వామిని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, అనంత విజయ్, తదితరులు ఆలయ మర్యాదలతో ఆమెను సత్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేవరకద్ర మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీఓ	8008901053
తహసీల్దార్	9000101478
ఎంఈఓ	9441269437
వ్యవసాయాధికారి	7288894319
ఏపీఎంఓ	8790990523
ఏపీఓ	70955043111
ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ	7995660195
ఎస్సై	9440904769
రైల్వేస్టేషన్	08504-280243
పోలీస్‌స్టేషన్	08504 -280233

సినిమా గైడ్



రాఘవేంద్ర : ఎంసీఏ

మండలంలో భూ ప్రక్షాళన 90 శాతం పూర్తైంది

» ఆర్డీఓ లక్ష్మీనారాయణ

భూత్పూర్, జనవరి 6: భూ ప్రక్షాళన కార్యక్రమం 90 శాతానికి పూర్తి కావస్తుందని రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలు మరో మారు తెలుసుకునేందుకు రెండవ విడత గ్రామసభ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆర్డీఓ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండలంలోని కర్వెన గ్రామంలో రెండవ విడత భూ ప్రక్షాళన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లక్ష్మీనారాయణ రికార్డు గురించి రైతులకు వివరించారు. ప్రభుత్వం రైతుల కోసం రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అన్ని గ్రామాల్లో భూ ప్రక్షాళన కార్యక్రమం దాదాపు ముగింపు దశకు వచ్చిందని, రెండవ విడత గ్రామసభల ద్వారా రైతులకు వారి భూమి వివరాలు తెలియజేస్తున్నామని అన్నారు. కర్వెనలో మొత్తం 5999 ఎకరాలకుగాను 5600ల ఎకరాలు సర్వేలో ట్యాలీ అయ్యిందని వివరించారు. 300ల ఎకరాలు కోర్టుకేసులు, ప్రభుత్వ భూములు, బినామి పట్టాలు ఉన్నాయని, వీటిని సరిచేయడానికి ఇంకా కొద్ది రోజుల సమయం పడుతుందని, త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గ్రామం మొత్తంలో సర్వే ప్రకారం 198 సబ్ డివిజన్ లను గుర్తించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, స్థానిక సర్పంచు సునితా రెడ్డి, స్థానిక నాయకులు యాదిరెడ్డి, మాన్యా నాయక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన దోకూర్ పవన్ కుమార్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 6: జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు గోవర్ధన్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్ చార్జి దోకూర్ పవన్ కుమార్‌రెడ్డి శనివారం గోవర్ధన్ గౌడ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. నర్సింహారెడ్డి, యం.డి. షఫీ యొద్దీన్ , నర్సింహులు, శ్రీను ఉన్నారు.

భగీరథ పనులను పర్యవేక్షించండి

» ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
» సజావుగా ఉమ్మడి అడ్డాకుల మండల సభ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల, పాల్గొన్న అధికారులు

అడ్డాకుల, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బగ్గి కమలమ్మ అధ్యక్షతన ఉమ్మడి అడ్డాకుల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భగీరథ పనుల విషయంలో అలసత్వం వహించొద్దని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులు ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ ల పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఉమ్మడి మండలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అధికారుల పనితీరుపై శాఖల వారిగా సమీక్షించారు.

ఇసుకపై నిలదీసిన సభ్యులు...

గతంలో ఎన్నడు లేని విధంగా ఉమ్మడి అడ్డాకుల మండలంలో ఇసుక కొరత ఏర్పడిందని ఇందుకు రెవెన్యూ శాఖ అధికారులే కారణమని సభ్యులు నాగిరెడ్డి, రంగారెడ్డిలు సభ దృష్టికి తెచ్చారు. ఓ వైపు ప్రభుత్వ నిర్మాణాలతో పాటు వ్యక్తిగత నిర్మాణాలు కుంటుపడుతున్నాయని మండలంలో వాగు ఉన్నప్పటికీ ఇసుక తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. జడ్పీటీసీ రామన్ గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి సైతం ఇసుక విషయంలో రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కల్పించుకొని నియోజకవర్గంలో ఏడు మండలాల్లో లేని సమస్య ఈ మండలంలోనే ఎందుకు వస్తుందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. పై అధికారులతో మాట్లాడి ఇసుక, మట్టి కొరత రాకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు పొన్నకల్ మహమూద్, తహసీల్దార్లు రాజేందర్‌రెడ్డి, కళ్యాణి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ఎంపీడీఓ నర్సింగరావు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేద ఇంట్లో వెలుగు దీపం కల్యాణ లక్ష్మి

» ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకుల, జనవరి 6: పెళ్లిలు చేసే పేదల ఇండ్లలో కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలు ఆశాదీపంలా మారాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం అడ్డాకుల మండల కేంద్రంలో మూసాపేట మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. గతంలో పెళ్లి రోజు సైతం ఆడ పిల్ల తల్లిదండ్రులు అప్పుల కోసం తిరిగే వారని ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతో వెసులుబాటు దొరికిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గి కమలమ్మ, జడ్పీటీసీ రామన్ గౌడ్, నాయకులు మహమూద్, శివరాములు యాదవ్, నక్క శిరీష, మూసాపేట తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ లు బాస్కర్ చందర్‌గౌడ్, చెన్నమ్మ, పెద్ద వెంకటయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

దేవరకద్ర, జనవరి 6: తెలంగాణలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్యే ఆల అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని శ్రీనివాస్‌గార్డెన్ ఫంక్షన్ హాల్లో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈవీ గోపాల్, మార్కెట్ చైర్మన్ జట్టి నర్సింహారెడ్డి, తహసీల్దార్ చిన్నకృష్ణయ్య, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, కొండ శ్రీనివాస్‌రెడ్డి, అంజన్ కుమార్‌రెడ్డి, ఆంజనేయులు, బాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

'చిరకాలం గుర్తుండే పనులు చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న పీయూ రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి

భూత్పూర్, జనవరి 6: ఎన్ ఎస్ఎస్ శిబిరంలో పనిచేస్తున్న వాలంటీర్లు గ్రామంలో చిరకాలం ప్రజలకు గుర్తుండేలా మంచి పని చేయాలని పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఎంవీఎస్ డిగ్రీ కళాశాల నాల్గవ యూనిట్ ఎన్ ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని ఆయన ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.యాదగిరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ గ్రామంలో మార్పు తీసుకొచ్చి ఆ గ్రామానికి చిరకాలం గుర్తుండిపోయేలా ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని, అప్పుడే ఎన్ ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశాన్ని చాటిన వారమవుతామన్నారు. ముఖ్యంగా అక్షరాస్యత, మూఢ నమ్మకాల నిర్మూలన, బాల్య వివాహాలపై అవగాహన, వీటితో పాటు స్వచ్ఛభారత్ పై చక్కటి అవగాహన కల్పించి గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ యొక్క కార్యక్రమం చిరకాలం గుర్తించిపోయేలా చేయాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉంటుందన్నారు.

విద్యార్థులు గ్రామంలో ప్రజల వద్ద మమేకమై వారి సమస్యలను పంచుకొని వారి కష్ట సుఖాలను తెలుసుకొని పరిష్కారించే మార్గాన్ని సూచించాలని అన్నారు. అనంతరం శనివారం ఉదయం విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ , శ్రమదానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శంకర్, ఎన్ ఎస్ఎస్ ప్రొగ్రామ్ అధికారి ఎల్.మహేష్, స్థానిక సర్పంచు కొండయ్య, ఎన్ ఎస్ఎస్, వాలెంటీర్ లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

జీన్గురాలలో గ్రామసభ

దేవరకద్ర, జనవరి 6: మండలంలోని జీన్గురాల గ్రామంలో రెండవ విడత భూ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ గ్రామంలోని రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ సర్వేలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు పట్టా పాస్‌పుస్తకాల్లో తప్పొప్పులు, ఆన్ లైన్ లో నమోదును సరి చేసుకోవాలని తెలిపారు.

ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరకద్ర, జనవరి 6: మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై అశోక్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎస్ఎఫ్ఐ క్యాలెండర్‌ను ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు రాజ్‌కుమార్, ఆంజనేయులు, వెంకటేష్, రామకృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్ఎంసీ చైర్మెన్ ల సమావేశం

భూత్పూర్, జనవరి 6: నేడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్ఎంసీ చైర్మెన్లకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ చైర్మెన్ల మండల అధ్యక్షుడు గడ్డం ఎల్లప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

ముదిరాజ్ సంఘానికి భవనం మంజూరు

భూత్పూర్, జనవరి 6: మండలంలోని మద్దిగట్ల గ్రామంలో ముదిరాజ్ యువజన సంఘం భవనం మంజూరు చేసినట్లు యువజన నాయకులు తెలిపారు. గతంలో ఎమ్మెల్యేకు భవనం కోసం విన్నవించగా స్పందించిన ఆయన స్వంత నిధుల ద్వారా కొంత మొత్తాన్ని మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద మంజూరు పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి అంజి, కోశాధికారి కురుమయ్యలున్నారు.

రోడ్డు మంజూరుపై హర్షం

భూత్పూర్, జనవరి 6: 44వ జాతీయ రహదారి నుంచి పేర్‌పల్లి గ్రామం మీదుగా హస్నాపూర్‌లో రూ. 2.40 కోట్ల వ్యయంతో బీటీరోడ్డు మంజూరు కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఈ రెండు గ్రామాల ప్రజాప్రతినిధులు, యువకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. బీటీ రోడ్డు మంజూరు కావడంతో గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, గతంలో చాలా సార్లు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల స్థాయిలో విన్నవించినా మంజూరు కాలేదని రాష్ట్రం ఏర్పాటు అయ్యాక మా గ్రామానికి రోడ్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపీటీసీ రమేష్‌చందర్, మండల రైతు సమన్వయకమిటీ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, మాజీ వైస్ఎంపీపీ రామేశ్వర్‌రావు, గ్రామ నాయకులు వెంకట్రాములు, రాజారెడ్డి, శేర్‌పల్లి, హస్నాపూర్ గ్రామ యువకులు, తదితరులు ఉన్నారు.

నారాయణపేట

నారాయణపేట - ధన్వాడ
దామరగిద్ద - మరికల్ - కోయిలకొండ

విహారయాత్రకు తరలిన విద్యార్థులు

నారాయణపేట రూరల్, జనవరి 6: మండలంలోని బోయిన్‌పల్లి తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం విహారయాత్రకు వెళ్లారు. ఈ యాత్రను ఎంఈఓ రాములు జెండా ఊపి వారిని సాగనంపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని జూపార్క్, సాలర్ జంగ్ మ్యూజియం, గోల్కొండ, చార్మినార్, తదితర చారిత్రాత్మక స్థలాలను సందర్శించేందుకు తరలివెళ్లారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాదగిర్ జనార్దన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే డీకే అరుణ రాక

ధన్వాడ, జనవరి 6: మాజీ మంత్రి, గద్వాల ఎమ్మెల్యే, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు ధన్వాడకు వస్తున్నట్లు సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కావలి నరహరిలు శనివారం ప్రకటనలో తెలిపారు. ఆమె ధన్వాడలోని శివసాయి మందిర సమీపంలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని చెప్పారు.

అంగన్ వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

ధన్వాడ, జనవరి 6: మండల కేంద్రంలోని కర్నగేరి అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం సర్పంచ్ ఇందిరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ధన్వాడ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9000101469
ఎంపీడీఓ	8008901054
ఈఓపీఆర్డీ	8008366944
ఈజీఎస్ ఏపీఓ	7095503884
పంచాయతీ రాజ్ ఏఈ	9441278959
పశు వైద్యాధికారి	9676135476
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660182
ట్రాన్స్‌కో ఏఈ	9440813466
ఎంఈఓ	9885583716
ఏపీఎం	8790990519
వైద్యాధికారి	9966699774

పేట మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	8008901066
తహసీల్దార్	9000101464
పోలీస్ ఎస్ఐ	9440900899
ఎక్సైజ్ ఎస్ఐ	9440564414
అగ్రికల్చర్ ఏఓ	7288894337
ట్రాన్స్‌కో ఏఈ	9440813468
ఇరిగేషన్ ఏఈ	7093604062
పంచాయతీరాజ్ ఏఈ	9642511224
విద్యాధికారి	9985637725
ఈజీఎస్ ఏపీఓ	7095504645
ఐకేపీ ఏపీఎం	8790990556
కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్	8297084472
ఐసీడీఎస్ సీడీపీఓ	9491051733
వెటర్నరీ డాక్టర్	7702771497

ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోండి

మరికల్, జనవరి 6: ప్రభుత్వం రాయితీపై రైతులకు అందించే సబ్సిడీ ట్రాక్టర్ల కోసం ఈనెల పది తేదీలోపు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ ఏఓ ప్రదీప్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

రజక గర్జనను జయప్రదం చేయాలి

ధన్వాడ, జనవరి 6: హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగే రజక గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ రజక సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, మండల కార్యదర్శి అలుగు మీది భాస్కర్‌లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

భక్తులకు అన్నదానం

దామరగిద్ద, జనవరి 6: మండలంలోని బొమ్మన్ పాడ్ గ్రామ కర్ముల్లమ్మ జాతరలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు శనివారం అన్నదానం చేశారు. అంతకు ముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు జరిగిన రెట్లపట్ల కార్యక్రమంలోని విజేతలకు టెంకాయలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయమ్మ, ఎంపీటీసీ అనంతమ్మ, ఉపసర్పంచ్ లక్ష్మీతో పాటు భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ధన్వాడ, జనవరి 6: కిష్టాపూర్, కిష్టాపూర్ మూల తండాలో పశు వైద్యాధికారులు శనివారం పశువులకు గాలికుంటు టీకాలను వేశారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ ప్రేంచందర్, రవి, వెంకటయ్య, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

మరికల్, జనవరి 6: నాలుగు మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న మరికల్‌లో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు శనివారం కోరారు. ఆరుగాలం పండించిన ధాన్యం మార్కెట్‌కు తరలించాలంటే పేట, దేవరకద్రకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీనివల్ల ట్రాన్స్‌పోర్టు చార్జీల భారం పడుతుందని చెప్పారు. దీన్ని నివారించేందుకు మరికల్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

కోయిలకొండ, జనవరి 6: మండలంలోని పల్లగుతండా, బూర్గుపల్లి గ్రామాల్లో శనివారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు మండల పశువైద్యాధికారి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని 1032 పశువులకు టీకాలు వేశామన్నారు. సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. పశువులకు రోగాలు వస్తే వెంటనే ప్రభుత్వ పశువైద్యశాలలో చూయించాలని వైద్యుల సలహాలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికుల సతమతం

దామరగిద్ద, జనవరి6: దామరగిద్ద నుంచి నారాయణ పేట వరకు రూ.13వేల కోట్ల వ్యయంతో జరిగే రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ అనుకున్న సమయంలో పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. ఈ సమస్యతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వాహనాలు వెళ్లే సమయంలో వచ్చే దుమ్ముధూళితో ఊపిరి తిప్పుకోలేకపోతున్నారు. ముక్కులు మూసుకుని ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. రోడ్డుపై కంకర తేలడంతో ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడుతున్నారు. రోడ్డుపై పెద్ద వాహనాలు వస్తున్న సమయంలో వాటి వెనుక ఏ వాహనం ఉందో కన్పించదు. అలాగే ముందు ఏ వాహనం వెళ్తుందో వెనుక ఉన్న వాహనంకు కన్పించడం లేదు. సమస్య ఇలాగే ఉంటే ప్రమాదాలు జరగవచ్చని ఈ ప్రాంత ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కంకరపై కనీసం వాటర్ కూడా పోయడం లేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


బస్సు వెళుతుంటే దుమ్ములేస్తున్న దృశ్యం

ఎస్ఎల్‌డీసీ ప్రిన్సిపల్‌కు సన్మానం

నారాయణపేట రూరల్, జనవరి6: పేట ఎస్ఎల్‌డీసీ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా ఎంపికైన కె.సత్యభాస్కర్‌రెడ్డిని శనివారం ఏబీవీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాగ్ కన్వీనర్ సింగారం ఆంజనేయులు మాట్లాడారు. కళాశాలకు సంబంధించిన భూమిని సైతం ప్రభుత్వ పరం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రావణ్, వినోద్, నిరంజన్‌రెడ్డి, అశోక్, లక్ష్మీకాంత్, పవన్, సత్తి, రాము, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

బీసీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

మరికల్, జనవరి6: బీసీలకు తెలంగాణ ప్రభుత్వం రూ.20వేల కోట్లు కేటాయించాలని బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు తిలేరు రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీలకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని, జనాభాకు అనుగుణంగా బీసీల 70 అసెంబ్లీ సీట్లు, 12ఎంపీ సీట్లు కేటాయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఎన్నికల ముందు బీసీల అభ్యున్నతికై బీసీ ఉప ప్రణాళికను ఏర్పాటు చేస్తానని చెప్పిన మాట నేటికీ అమలుకు నోచుకోలేదని వాపోయారు.

నేడు రజకుల చలో హైదరాబాద్

కోయిలకొండ, జనవరి 6: రాష్ట్రంలోని రజకులందరినీ ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు తరలివెళుతున్నట్లు రజక సంఘం మండలాధ్యక్షుడు రామకృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా రజకులను ఎస్సీలుగా గుర్తించాలని ప్రభుత్వంతో పోరాడుతున్న ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని మండిపడ్డారు. మండలంలోని రజకులందరూ భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

నిరుపయోగంగా ట్రై సైకిళ్లు

ధన్వాడ, జనవరి 6: స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్రై సైకిళ్లు మండలంలో నిరుపయోగంగా ఉన్నాయి. వీటిలో కొన్ని శిథిలావస్థకు చేరాయి. ధన్వాడ పంచాయతీ కార్యాలయం వద్ద ఏడు ట్రై సైకిళ్ల చక్రాలు ఊడిపోయి దిష్టిబొమ్మలా దర్శనం ఇస్తున్నాయి. పంచాయతీ అధికారులు , నాయకులు వీటి జోలికి వెళ్లకుండా మురుగు కాల్వలో తీసిన మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తున్నారు.

రేపు కుంకుమార్చన

ధన్వాడ, జనవరి 6: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ సారథ్యంలో సోమవారం అలుగు ఆంజనేయ స్వామి దేవాలయంలో కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కందూరు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణలు శనివారం ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగే ధార్మిక కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు ప్రముఖ కవి ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కోఆర్డీనేటర్ ఉత్తరపల్లి రామాచారీ హాజరు అవుతారని చెప్పారు.

సంక్షిప్త వార్తలు

చురుగ్గా రోడ్డు నిర్మాణ పనులు



ధన్వాడ, జనవరి 6: మండల కేంద్రం నుంచి కంసాన్ పల్లికి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డుగా మూడురోజులుగా చురుగ్గా జరుగుతున్నాయి. మట్టి రోడ్డును బీటీగా మార్చేందుకు స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి రూ.1.10కోట్లను మంజూరు చేయించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు శనివారం నాటికి కంసాన్ పల్లి నుంచి వీరభద్రప్ప పొలం వరకు రోడ్డు పనులు పూర్తి చేశారు. రోడ్డు ఏర్పాటుపై ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు చెక్కుల అందజేత

ధన్వాడ, జనవరి 6: ధన్వాడ గ్రామంలో వ్యవసాయ గోదాం నిర్మించడానికి మూడెకరాల స్థలం ఇచ్చిన రైతులు కృష్ణయ్య, బాలయ్య, కొత్త కేశవులకు శనివారం ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవ రెడ్డి రూ.1.05 లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం అఖిలపక్ష సమావేశంలో ధన్వాడలో కొత్తగా నిర్మించిన వ్యవసాయ గోదాంకు స్వర్గీయ చిట్టెం కేశవర్ధన్ రెడ్డి పేరు పెట్టాలని తీర్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామచంద్రయ్య, సర్పంచ్ ఇందిరమ్మ, మాజీ సర్పంచ్ రాజు యాదవ్, ఎంపీటీసీ మల్లయ్య, కోఆప్షన్ రహమాన్ ఖాన్, కిష్టాపూర్ ఉప సర్పంచ్ చిట్టెం దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్ మండల చైర్మన్ గా మనోహర్ గౌడ్

నారాయణపేట రూరల్, జనవరి 6: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల వేదిక పేట మండల చైర్మన్ గా మనోహర్ గౌడ్‌ను శనివారం ఎన్నుకున్నారు. స్థానికంగా ఎన్నుకున్న ఈ కమిటీలో కన్వీనర్‌గా బాల్‌రాం, కో కన్వీనర్‌గా ముకుందప్ప, రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మణ్, శివాజీ, నర్సిములు, ఆర్.వెంకట్రాములు, కావలి రమేష్, దస్తప్ప, సభ్యులుగా నరహరి, రాంనాయక్, కాశీనాథ్, కృష్ణయ్య, సాయిలు, వెంకటయ్య, ప్రభాకర్ ఉన్నారు.

'మాలలపై చిన్నచూపు తగదు'

ధన్వాడ, జనవరి 6: ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ల కేటాయింపు, నామినేటెడ్ పదవుల నియామకంలో టీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగ సామాజిక వర్గానికి పెద్దపీట వేసి మాలలను రాజకీయంగా చిన్నచూపు చూస్తుందని మాల మహానాడు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. శ్రీనివాసులు ఆరోపించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ ఎస్సీ రిజర్వు స్థానాల్లో 70 శాతం టికెట్లను మాదిగలకు ఇచ్చి విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

క్రైమ్ వార్తలు



సాయినగర్‌లో చోరీకి గురైన ఇల్లు

వనపర్తిలో వరుస దొంగతనాలు

● సాయినగర్‌లో మూడు ఇళ్లలో 15 తులాల బంగారం, 2లక్షల 60వేల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

వనపర్తి క్రైం, జనవరి 6: రెండో రోజు కూడా వనపర్తి పట్టణంలో దొంగలు మళ్లీ చెలరేగారు. పట్టణంలో సాయినగర్ కాలనీలో ఆర్టీసీ డ్రైవర్ కొండయ్య ఇంటికి తాళం వేసి ఆరోగ్యం బాగా లేక హైదరాబాద్ వెళ్లాడు. తాళం వేసిన ఇంటిని గమనించిన దొంగలు తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న 15 తులాల బంగారం, 2లక్షల 60వేల నగదును దోచుకెళ్లారు. అక్కడి నుంచి పక్కనే ఉన్న భారతమ్మ, విలేకరి నగేష్ ఇంట్లో చోరీకి ప్రయత్నించగా వారు మేలుకొనటంతో దొంగలు పరారయ్యారు.

విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్‌ఐ నాగశేఖర్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితు ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తేనె టీగల దాడిలో వృద్ధురాలికి గాయాలు

చిన్నచింతకుంట, జనవరి 6: చిన్నచింతకుంట మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు కుమ్మరి నర్సమ్మపై శనివారం తేనె టీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఉదయం ఎప్పటిలాగే స్థానిక శివాలయం వద్ద అన్నదాన సత్రంలో వంట చేస్తుండగా తేనె టీగల గుంపు మూకుమ్మడిగా ఆమెను తీవ్రంగా కరిచాయి. దీంతో సమీపంలో ఉన్న గ్రామస్థులు చికిత్స నిమిత్తం దేవరకద్ర నుంచి మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా.. జైలుశిక్ష

మక్తల్‌రూరల్, జనవరి 6: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఏడుగురు నిందితులకు ఒకరికి మూడురోజులు జైలు, ఇద్దరికి రెండు రోజుల జైలు, నలుగురికి ఒకరోజు జైలుశిక్షతోపాటు రూ.2వేల చొప్పున జరిమానా విధిస్తూ నారాయణపేట జడ్జి తీర్పు ఇచ్చినట్లు మక్తల్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. తాగిన మైకంలో వాహనాలునడిపితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు.

ఐటీ సీన్ హైదరాబాద్‌కు..!

- గద్వాలలో ముగిసిన దాడులు
- సోమవారం హైదరాబాద్ ఐటీ కార్యాలయంలో హాజరు కావాలని నోటీసులు
- తనిఖీల్లో నగదు, బంగారం పట్టుబడిందనే ప్రచారం
- రైతులకు సేవ ముసుగులో ప్రభుత్వానికి రూ.కోట్లలో పన్ను ఎగవేత
- వరుస దాడులతో అయోమయంలో ఆర్గనైజర్లు
- బెంబేలెత్తుతున్న విత్తన కంపెనీల యజమానులు

ఆంధ్రజ్యోతి గద్వాల, జనవరి 6: గద్వాల కాటన్ సీడ్ మిల్లుల్లో, యజమానుల గృహాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన ఐటీ దాడులు ముగిశాయి. దాడుల్లో ఏమి లభించాయనే విషయాలను మాత్రం ఐటీ బృందాలు వెల్లడించలేదు. కానీ చాలా మంది కాటన్ సీడ్ మిల్లు యజమానులను మాత్రం సోమవారం హైదరాబాద్ కార్యాలయానికి రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేసి వెళ్లారని తెలిసింది.

విశ్వసనీయ సమాచారం మేరకు.. కాటన్ సీడ్ సాగుకు సంబంధించిన మొత్తం లావాదేవీల వివరాలను 2001 నుంచి 2017 వరకు ఇవ్వాలని ఐటీ అధికారులు నోటీసులు జారీ చేశారు. పక్కా సమాచారంతో సోమవారం హైదరాబాద్ ఐటీ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించారు.

గురు, శుక్రవారాల్లో జరిపిన దాడుల్లో కాటన్ రైతులు తీసుకున్న పెట్టుబడులు ఎన్ని.. ఏ మేర వడ్డీలు చెల్లించారనే విషయాలపై ఆరా తీశారు. అలాగే పనికిరాని విత్తనాలను మిల్లుల యజమానులు తీసుకొని నకిలీ విత్తనాలుగా అమ్మకాలు సాగించారనే విషయంపై కూడా విచారణ జరిపారు. ఏయే బ్యాంకుల్లో ఎంత రుణాలు ఉన్నాయి.. డిపాజిట్లు ఎన్ని ఉన్నాయి. కరెంటు ఎకౌంట్‌లో ఎన్ని కోట్ల మేర లావాదేవీలు నిర్వహిస్తున్నారనే సమాచారం తెలుసుకున్నారు.

అధికారులు వరుస దాడులు నిర్వహిస్తుండడంతో విత్తన కంపెనీల యజమానులు, ఆర్గనైజర్లు బెంబేలెత్తిపోతున్నారు.



గింజలు వేరుచేసిన పత్తి

● నగదు, బంగారం పట్టుబడిందనే ప్రచారం..

ఐటీ అధికారులు వారి ఇళ్లలో అణువు అణువు శోధించినట్లు తెలిసింది. దీంతో ఐదు కిలోల బంగారం, రూ.ఎనిమిది కోట్ల నగదు పట్టుబడిందనే ప్రచారం జరుగుతోంది. మిల్లులు, గృహాల నుంచి చాలా సంచుల్లో పత్రాలను హైదరాబాద్‌కు తీసుకెళ్లినట్టు సమాచారం.

● రైతులకు సేవ ముసుగులో దందా..

విత్తన కంపెనీలు వేల రూ.కోట్ల లావాదేవీలు నిర్వహిస్తు ప్రభుత్వానికి పన్నులు ఎగవేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రైతులకు చేయూత అందిస్తున్నామని తమ రికార్డుల్లో నమోదు చేసి ఐటీ శాఖకు పన్ను ఎగవేస్తున్నారు. ప్రముఖ పత్తి విత్తన కంపెనీ కావేరి, న్యూజివీడు కంపెనీలపై హైదరాబాద్, కరీంనగర్‌లలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎక్కువ మొత్తం గద్వాల ప్రాంత రైతాంగానికి ఇస్తున్నట్లు తెలపడంతో ఐటీ శాఖ అధికారులు గద్వాల కాటన్ సీడ్ మిల్లులపై, వారి ఇళ్లలో సోదాలు నిర్వహించినట్టు తెలుస్తోంది.

వ్యక్తి దారుణ హత్య

- వివాహేతర సంబంధమే హత్యకు దారితీసింది
- నిందితుడు, హతుడు ఇద్దరూ ప్రకాశం జిల్లావాసులు

హన్వాడ, జనవరి 6: వివాహేతర సంబంధం ఓ హత్యకు దారి తీసిన సంఘటన శనివారం మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలో చోటు చేసుకున్నది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని షేక్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లా రామయ్యపాలెం గ్రామానికి చెందిన సాదిక్, జహీరాలు పనిచేసేందుకు ఇక్కడికి వచ్చారు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన గంగిరెడ్డి (34)కి సాదిక్ భార్యతో వివాహేతర సంబంధం ఉండేది. సాదిక్, సాదిక్ భార్య జహీరా ఇక్కడ పని చేసే విషయాన్ని తెలుసుకున్న గంగిరెడ్డి శుక్రవారం రాత్రి గ్రామానికి చేరుకొని నేరుగా సాదిక్ వద్దకు వెళ్లాడు. గతంలోనే వీరిద్దరి మధ్య గొడవలు జరిగేవి. గంగిరెడ్డి రాత్రి సమయంలో సాదిక్ భార్యతో మాట్లాడుతున్న సమయంలో గొడవ జరిగింది. గంగిరెడ్డిని సాధిక్ బెదిరించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి అయ్యాక మళ్లీ గంగిరెడ్డి వారి వద్దకు రావడంతో అప్పటికే ఆగ్రహంతో ఉన్న సాదిక్ కత్తితో పొడిచి, గొంతు కోశాడు. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శనివారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సాదిక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గంగిరెడ్డికి పెళ్ళైనా పిల్లలు లేరని పోలీసులు తెలిపారు.



మృతి చెందిన గంగిరెడ్డి

ప్రైవేటు బస్సుకు ఊడిన చక్రం యాక్సిల్

● విద్యార్థులకు తృటిలో తప్పిన ముప్పు

అయిజ, జనవరి 6: జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల బస్సు (ఏపి21వై -3888) బింగిదొడ్డి, తాటికుంట, నాగర్‌దొడ్డి తదితర గ్రామాలనుంచి విద్యార్థులను తీసుకుని వస్తోంది. అయిజ పట్టణంలోని సాయిబాబ ఆలయం సమీపంలోకి రాగానే బస్సు కుడి వైపున వెనుక చక్రం యాక్సిల్ ఊడి టైర్ బయటకు వస్తుండటాన్ని గమనించిన డ్రైవర్ బస్సును నిలిపివేశాడు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దురదృష్టవశాత్తు ప్రమాదం చోటుచేసుకుని ఉంటే విద్యార్థులకు ప్రమాదం చోటుచేసుకునేది. వెంటనే విద్యార్థులను ఇతర బస్సులో తరలించారు.



చక్రం యాక్సిల్ పనిచేయక ఆగిన బస్సు

సబ్సిడీ గొర్రెల పట్టివేత

- రెండు బొలేరో వాహనాలు, రెండు డీసీఎంలలో తరలిస్తుండగా పట్టివేత
- పుల్లూరు గ్రామశివారులో పట్టివేత
- 200 సబ్సిడీ , 15 సొంత గొర్రెల స్వాధీనం



పట్టుబడిన సబ్సిడీ గొర్రెలు

ఉండవల్లి, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొల్ల, కురుమల వారికి సబ్సిడీ కింద అందజేసిన గొర్లపథకం అడ్డదారులకు కేరాఫ్ అవుతున్నది. ఇటీవల జోగులాంబ గద్వాల జిల్లాలో సబ్సిడీ గొర్రెలను అమ్మడానికి, తీసుకెళ్తుండగా పోలీసుల తనిఖీలో పట్టుబడ్డాయి. మానవపాడు పోలీసుస్టేషను పరిధిలో సబ్సిడీ గొర్లను పట్టుకుని 24గంటలు గడవకముందే శనివారం గొర్లను తరలిస్తున్న నాలుగు వాహనాలను ఉండవల్లి పోలీసులు పట్టుకున్నారు. ఏఎస్‌ఐ రాంచందర్‌జీ తెలిపిన వివరాల మేరకు... వనపర్తిజిల్లా ఘనపురం మండలం వెంకట్రాంపల్లి గ్రామానికి చెందిని ఇద్దరు వ్యక్తులు సిద్ధ పర్వతాలు, సిద్ధ విష్ణులు 258 గొర్లను కొనుగోలు చేసి ఏపి22 టిపి 6832, టీఎస్06యుబి-1720 డీసీఎం వాహనాలలో అనంతపురం జిల్లా గుత్తి ప్రాంతంలో అమ్మడానికి తీసుకెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. మరో రెండు టీఎస్05యుబి-1502, ఏపి22టిబి- 5147నంబరు గల బొలేరా వాహనాల్లో నల్గొండ జిల్లా మల్లెపల్లి గ్రామంలో రామాంజనేయులు ఆ ప్రాంతంలో 99గొర్లను కొనుగోలు చేసి కర్నూలు జిల్లా వెల్దుర్తిలో అమ్మడానికి తీసుకెళ్తూ... పుల్లూరు గ్రామశివారులో తనిఖీలు నిర్వహిస్తున్న ఉండవల్లి ఏఎస్‌ఐ, పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. దీంతో వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలించి పశువైద్యాధికారులకు సమాచారం ఇవ్వగా డాక్టర్ శిరీష, వైద్యబృందం గొర్లకు పంచానామా నిర్వహించి నల్గొండ జిల్లా నుంచి తరలిస్తున్న వాటిలో 34సబ్సిడీ, 65 యజమానులవని, వనపర్తి జిల్లా నుంచి తరలిస్తున్న వాటిలో 166సబ్సిడీ, 92నాన్ సబ్సిడీ గొర్లుగా గుర్తించారు. దీంతో గొర్లను కొనుగోలు చేసిన ముగ్గురు వ్యక్తులతో పాటు వాహన డ్రైవర్లు మిట్ట రామాంజనేయులు, వంశీ, నర్సింహులు, దాసరి సైదులుపై కేసు నమోదుచేసినట్లు ఏఎస్‌ఐ రాంచందర్‌జీ తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. విలాసాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబరు23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్ను, పెట్టుబడుల్లో నిదానం అవసరం.



తులారాశి: (సెప్టెంబరు24-అక్టోబరు23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబరు24-నవంబరు22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబరు23-డిసెంబరు21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబరు22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్ను, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-విజయమళ్ళ బిందుమాధవ శర్మ

నర్వలో ఉద్రిక్తం

- ఇరు వర్గాల మధ్య తోపులాట
- పోలీస్ పికెట్ ఏర్పాటు

నర్వ, జనవరి 6: మహబూబ్‌నగర్ జిల్లా నర్వలో శనివారం సాయంత్రం గ్రామ సర్పంచ్ వర్గం, రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులు, ఎంపీటీసీ సభ్యుడి పక్షాన గ్రామస్థులు ఇరువర్గాల మధ్య తోపులాట, ఘర్షణకు దారితీసింది. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితుల సమాచారాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు చేరవేసిన అనంతరం సర్పంచ్ వర్గీయులు కొందరు రోడ్డు పక్కన టీ కొట్టు పెట్టుకున్న నర్సింహారెడ్డి అనే యువకుడి ఇంటి వద్దకు వచ్చి డబ్బాను తొలగిస్తావా? లేదా? అంటూ దబాయించారు. సామాన్లు తీస్తుండగానే మరికొందరు డబ్బాను దొబ్బడంతో నర్సింహారెడ్డి కాళ్లకు గాయాలయ్యాయి. నడవలేని స్థితిలో ఉండగా ఇంత దౌర్జన్యం సర్పంచ్ వర్గీయులకు తగదని అక్కడే ఉన్న ఎంపీటీసీ సభ్యురాలి భర్త అయ్యన్న, కో ఆప్షన్ సభ్యుడు పజల్, ఇళ్లు కోల్పోయిన బాధిత వర్గీయులు ఘర్షణకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను అదుపు చేశారు. అయినా వినకుండా ఇరు వర్గాలు రోడ్డుపైనే ఉండడంతో ఎస్ఐ ఖాజా మసియొద్దీన్, మరికల్ ఎస్ఐ జములప్పతో మాట్లాడి పోలీస్ బలగాలను రప్పించి ఇరు వర్గాలను హెచ్చరించారు. ఐతే ముందు జాగ్రత్త చర్యగా ఇరువురు ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు.





నర్వలో తోపులాడుకుంటున్న ఇరు వర్గాలు

సంక్షిప్త వార్త



గడ్డి ట్రాక్టరును ఢీకొన్న లారీ

గడ్డి ట్రాక్టర్‌ను ఢీ కొన్న లారీ తప్పిన ప్రమాదం

మానవపాడు, జనవరి 6 : జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడులోని పెట్రోల్ పంపు వద్ద గడ్డి ట్రాక్టరును లారీ ఢీ కొన్న ఘటన శనివారం చోటుచేసుకుంది. ఎర్రవల్లి ప్రాంతం నుంచి పశువుల మేతతో వస్తున్న ట్రాక్టరును మండల కేంద్రానికి సమీపంలో అదే వైపు వస్తున్న లారీ వెనుక నుంచి వేగంగా ఢీకొనడంతో ట్రాక్టరు బోల్తాపడింది. వెంటనే డ్రైవర్‌తో పాటు కూలీలు కిందకు దూకి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. విద్యుత్ లైన్ సమీపంలోకివెళ్లి ఆగడంతో ఊపిరి పీల్చుకున్నారు. లేదంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు.

విత్తనోత్పత్తి రైతులకు సబ్సిడీ ఇచ్చేందుకు కృషి

- రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ కోటేశ్వర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

వంగూరు, జనవరి, 6 : వేరుశనగ సీడ్ విత్తనోత్పత్తి రైతులకు రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆ కార్పొరేషన్ చైర్మన్ కోటేశ్వర్‌రావు హామీ ఇచ్చారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం తిర్మలగిరిలో వేరుశనగ సీడ్ విత్తనోత్పత్తి సహకార సంఘం రైతుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేరుశనగ రైతులు తమ సమస్యలను కోటేశ్వర్‌రావుకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేరుశనగకు తగిన మద్దతుధర కల్పించి రైతులకు మేలు చేస్తానని, ఫౌండేషన్ కె-6 విత్తనాలకు 33శాతం సబ్సిడీపై ప్రొడక్షన్ రైతులకు ఇవ్వడానికి, సీడ్ కార్పొరేషన్‌లో షేర్‌హోల్డర్ రైతులకు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో విత్తన ధ్రువీకరణ డైరెక్టర్ కేశవులు, తిర్మలగిరి సహకార సంఘం చైర్మన్ కృష్ణారెడ్డి, కార్యదర్శి అల్వాల్‌రెడ్డి, ఏడీఏ శ్రీనివాస్ రాజు, ఏవో తనూజ రైతులు పాల్గొన్నారు.

చాగాపురం విద్యార్థికి రాష్ట్ర స్థాయి నగదు పురస్కారం



విద్యార్థి నరేష్‌ను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ఇటిక్యాల, జనవరి6: గ్రీన్‌కోర్, జోగుళాంబగద్వాల జిల్లా ఆధ్వర్యంలో ఓజోన్ పొర సౌరదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచనపోటీల్లో చాగాపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి నరేష్ మొదటి స్థానం పొంది నగదు పురస్కారం అందుకున్నట్లు హెచ్ఎం నర్సింహస్వామి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణాన ఏర్పాటు చేసిన అభినందన సభలో హెచ్ ఎం మాట్లాడుతూ గతేడాది సెప్టెంబరు 16న నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కె. నరేష్ పాల్గొని మొదటిస్థానం పొందడం గర్వకారణమన్నారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రూ.10వేల చెక్కును పొల్యూషన్ కంట్రోల్ బోర్డు స్టేట్ ఎన్‌జీసీ ప్రాజెక్ట్ అధికారి రాధిక, సౌమ్య, జిల్లా కోఆర్డినేటర్ నాగమద్దిలేటి ద్వారా చెక్కును అందజేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థి నరేష్‌ను ఎంఈవో రాజు, ఎన్‌జీసీ ఇన్ చార్జి సురేఖ, ఉపాధ్యాయులు శేఖర్, మొగులాల్, పాండురంగ బీసన్న, ప్రతాప్‌లు అభినందించారు.

SUNDAY SPECIAL ఆదివారం ప్రత్యేకం



రేగుల పేట

- రేగు పండ్లకు ప్రసిద్ధిగాంచిన గాజుల పేట సహజసిద్ధమైన ఫలాలతో కాసులపంట
- ఉపాధి పొందుతున్న 100కుపైగా కుటుంబాలు
- రోజూ 100 నుంచి 150 గంపల పండ్లు విక్రయం
- ఏటా లక్షల రూపాయల వ్యాపారం
- తెలంగాణ, రాయలసీమ, కర్ణాటకలలో మంచి డిమాండ్

వంద గ్రాముల రేగు పండ్లలో పోషకాలు ఇలా..

కొవ్వు	- 0.2 గ్రాములు
కాల్షియం	- 25.6 మిల్లీ గ్రాములు
క్యాలరీలు	- 79
ప్రొటీన్లు	- 1.2 గ్రాములు
సోడియం	- 3.5 మిల్లీ గ్రాములు
పాస్ఫరస్	- 26.8 మిల్లీ గ్రాములు
విటమిన్ -ఏ	- 10 మైక్రో - గ్రాములు
విటమిన్ -సీ	- 70 మిల్లీ గ్రాములు
పిండి పదార్థాలు	- 20.2 గ్రాములు

అడ్డాకుల, జనవరి 6: మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం గాజులపేట గ్రామం రేగు పండ్లకు ప్రసిద్ధిగాంచింది. తరతరాలుగా రైతులు ఇక్కడ రేగు చెట్లను పెంచి పోషిస్తున్నారు. పొలాల గట్లపై సహజ సిద్ధంగా పెరిగే ఈ చెట్ల కొమ్మలు కత్తిరిస్తూ, ఎత్తుగా ఎదిగేలా చూస్తున్నారు. దీంతో ఆ గ్రామంలో వేలాది సంఖ్యలో రేగు వృక్షాలు వృద్ధి చెందాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొస్తుందో లేదో గానీ ఏటా మూడు నెలలు రైతులు ఈ రేగు పండ్లను అమ్ముకుని, లాభాలు గడిస్తున్నారు. 100కుపైగా కుటుంబాలు ఈ చెట్లతో లబ్ధిపొందుతున్నాయి. ఈ రేగు పండ్ల రుచి కూడా ప్రత్యేకమైనది. దీంతో గద్వాల, కొత్తకోట ప్రాంతాల నుంచి కొనుగోలు దారులు వచ్చి, చెట్లను గుత్తకు తీసుకుంటున్నారు. ఏటా ఒక్కో కుటుంబం ఒక్కో చెట్టుకు రూ.వెయ్యి నుంచి రూ. రెండు వేల దాక రాబడి పొందుతుండడం విశేషం.

ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్

గాజులపేట రేగు పండ్లకు ఇతర ప్రాంతాల నుంచి మంచి డిమాండ్ ఉంది. అందుకే వ్యాపారులు ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు హైదరాబాద్, కర్నూల్, రాయిచూర్ ప్రాంతాలకు ఈ పండ్లను తరలిస్తున్నారు. కొందరు వ్యాపారులు ఉదయాన్నే రైతుల ఇండ్ల వద్దకు వచ్చి పండ్లను తీసుకెళ్తుండగా, ఇంకొందరు పాలమూరు రైతు బజారుకు వచ్చి, గంపల లెక్కన కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. గ్రామం నుంచి రోజూ 100 నుంచి 150 గంపల రేగు పండ్లు బయటకు వెళ్తుంటాయి. సీజన్ పూర్తయ్యే లోపు లక్షలాది రూపాయల వ్యాపారం జరుగుతోంది.

విశిష్ట ఫలం - సంప్రదాయం పదిలం

శబరికి తోబుట్టువులా ఎంగిలి పండ్లు తిన్నావు.. అంటు రామాయణ గాథలో భక్తరామదాసు రామచంద్రుడిని గురించి పాడిన పాట తెలిసిందే. పూర్వకాలంలో రామ భక్తురాలు అయిన శబరి శ్రీరాముడికి రుచి చూసి కొసిరి, కొసిరి తినిపించినవి ఈ బదరీ ఫలాలే. నాటి నుంచి నేడు మనం సంక్రాంతి సందర్భంగా భోగి రోజు రేగు పండ్లను పూజించడం చూస్తే మన సాంప్రదాయంలో ఈ పండ్లకు ఎంత ప్రత్యేకత ఉందో తెలుసోతంది.



గాజులపేట గ్రామ పంచాయతీ

పండులో ఔషధాలు

మనిషికి అవసరమైన 24 రకాల ఆమైనో ఆమ్లాలలో 18 రకాలు రేగు పండ్లలో లభిస్తాయి. ఈ పండులో యాంటి ఆక్సిడెంట్లు పుష్కలం. దీంతో ఆజీర్తి, కడుపుమంట, గొంతునొప్పి, అస్తమా కండరాల నొప్పి దూరమవుతాయి. చర్మ సౌందర్యం లభిస్తుంది. ఎర్ర రక్త కణాలను శుభ్రపరిచి, గుండె సంబంధిత వ్యాధులను దరి చేరనీయదు. క్యాన్సర్ రక్త కణాలను నిలువరిస్తుంది. కాలేయాన్ని కాపాడుతుంది. గర్భిణుల్లో వాంతులు, వికారాలను తగ్గిస్తుంది. మూత్రపిండాలు, ముఖ్యంగా ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన కఫంను బయటకి పంపి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదం చేస్తాయి.

- రేగు చెట్టు ఆకు కషాయంతో అర్శమొలలు, భగందరం, పిషర్ ఉన్న వారికి ఊరట లభిస్తుంది.
- బెరడును ఎండబెట్టి, పొడి చేసుకొని గాయాలు, పుండ్లపై చల్లుకుంటే తగ్గుతాయి. ఆయుర్వేదంలో ఈ బెరడును డయేరియాకు ఔషధంగా వాడతారు.
- వేరు కషాయం నీళ్ల విరోచనాలు, జ్వరాలు, సాధారణ నొప్పులు తగ్గడానికి ఉపయోగపడుతుంది.

స్ఫూర్తిదాయకులు ఆ రైతులు

ప్రస్తుతం అన్ని ధాన్యాలు, పండ్లు హైబ్రీడ్‌వే ఉన్నాయి. ప్రకృతి సిద్ధమైన పండ్లు దాదాపు కనుమరుగవుతున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన, రసాయనిక రహిత రేగు పండ్లను అందిస్తున్న గాజులపేట రైతులు స్ఫూర్తి దాతలే.

ఆరోగ్యం చెల'రేగు'

తియ్యతియ్యగా, పుల్లపుల్లగా ఉండే రేగు పండ్లు అత్యంత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఇలా చెట్టులోని అని భాగాలు మనిషి ఆరోగ్యానికి, వ్యాధుల నిరోధకానికి దోహదం చేస్తాయి. వివిధ ప్రాంతాల్లో జిజిపస్ మారిటియానా, నార్‌కెలికల్, బెర్, బోరీ, జోర్, బెరి, పేర్లతో పిలిచే ఈ రేగు పండ్లను, చెట్లను ఆయుర్వేదంలో ఉపయోగిస్తుండడం విశేషం.

అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలి



మా ఊరి రేగు పండ్లకు మంచి డిమాడ్ ఉంది. ఉట్టిగా రాలిపోకుండా జనాలకు అమ్మితే వారు తింటారు. మాకు కొన్ని డబ్బులు వస్తాయి. రైతు బజారుకు తీసుకెళ్తే అమ్ముకోనియడం లేదు. అరుదుగా దొర్కే పండ్లను అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలి.

- రాజేశ్వరి, గాజులపేట

ప్రతి రైతూ రేగు చెట్లను పోషిస్తారు



మా గ్రామంలో ప్రతి రైతు పొలం గట్లపై ఉన్న రేగు చెట్లను నరికి వేయకుండా, పెంచి పెద్ద చేశారు. మా పొలంలో సైతం చెట్లున్నాయి. వాటిని గుత్తకు ఇస్తాం. ఈసీజన్ లో లక్షలాది రూపాయల వ్యాపారం జరుగుతుంది. రైతులు పండ్లను అమ్ముకోవడానికి రైతు బజారులో స్థలం కేటాయించాలి.

- సత్యయ్య, గాజులపేట



చెట్లకు విరగకాసిన రేగు పండ్లు



రేగు పండ్లను ఏరుతున్న దృశ్యం





బి. మానస
సుభాష్‌నగర్,
మహబూబ్‌నగర్

21 చుక్కలు
11 వరకు
మధ్యచుక్క






కె. జయశ్రీ
మల్దకల్,
జోగుళాంబ గద్వాల

21 చుక్కలు
11 వరకు
మధ్యచుక్క





వార్ల వీణా
మహబూబ్‌నగర్

19 చుక్కలు
3 వరుసలు
3 వచ్చే వరకు





బి. ప్రవీణ
కరివెన
మహబూబ్‌నగర్

21 చుక్కలు
11 వరకు
మధ్యచుక్క





విజయ
మహబూబ్‌నగర్

25 చుక్కలు
7 వరుసలు
7 వచ్చే వరకు





వై. రేణుక దేవి
మాద్వార్
మహబూబ్‌నగర్

16 చుక్కలు
2 వరుసలు
2 వచ్చే వరకు

చక్కని చుక్కల ముగ్గులకు ఆహ్వానం

చుక్కల ముగ్గులు ముచ్చటగా తెల్లకాగితంపై వేయండి.. చక్కని రంగులు నింపండి.. మీ స్మార్ట్‌ఫోన్ తో మంచి ఫొటో తీసి మాకు వాట్సాప్‌లో పంపించండి. మేము ప్రచురిస్తాం. మీ ఫోటోను జత చేయడం మరచిపోకండి.

9573780107 | 9866922730


నాగర్‌కర్నూల్: ప్రథమ బహుమతి సాధించిన ముగ్గు


నాగర్‌కర్నూల్: ద్వితీయ బహుమతి సాధించిన ముగ్గు

రంగురంగులతో.. ముచ్చటైన ముగ్గులతో ముత్యాల ముగ్గుల పోటీలు అంబరాన్నంటాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో శనివారం నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. నాగర్‌కర్నూలు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈపోటీలు జరిగాయి. 'ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు' ఆధ్వర్యంలో సాగాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మహిళలు వేసిన రంగవల్లులు కందనూలు, కల్వకుర్తిలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు కాపాడుకునేందుకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఇలాంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు వేసిన అందమై ముగ్గులను చూసి న్యాయ నిర్ణేతలు విజేతలను ప్రకటించారు.


నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో ముగ్గులు వేస్తున్న మహిళలు


నాగర్‌కర్నూల్: తృతీయ బహుమతి సాధించిన ముగ్గు


నాగర్‌కర్నూల్: ముగ్గులను పరిశీలిస్తున్న అథితులు

- ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- రంగురంగులతో ఆకట్టుకున్న ముగ్గులు
- పండుగకు ముందే సంక్రాంతి శోభ
- సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం : పలువురు వక్తల పిలుపు
- సంప్రదాయాలను కాపాడుతున్న ఆంధ్రజ్యోతి : ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
- అధిక సంఖ్యలో హాజరైన మహిళలు
- నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో విజయవంతంగా ముగిసిన పోటీలు
- విజేతలకు బహుమతులు ప్రదానం

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో

రంగవల్లులు

నాగర్‌కర్నూల్‌లో విజేతలు వీరే.

నాగర్‌కర్నూల్‌కు చెందిన శ్రీలక్ష్మీ మొదటి స్థానం సంపాదించి రూ.5వేలు నగదు బహుమతిని అందుకున్నారు నగరపంచాయతీ చైర్మన్ వంగ మోహన్ గౌడ్ బహుమతిని అందించారు. విజేత శ్రీలక్ష్మీ ఈసందర్భంగా ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. తాడూరు మండల వ్యవసాయాధికారి నీతికి రెండో బహుమతి దక్కింది. ఆమెకు రూ.3వేల నగదును ఐసీడీఎస్ సీపీడీఓ ప్రజ్వల అందజేశారు. మూడో బహుమతి నాగర్‌కర్నూల్‌కి చెందిన గీతకు వరించింది. డీపీఆర్వో రామ్మోహన్ రావు ఆమెకు రూ.2వేలు నగదును ఇచ్చారు. ఆంధ్రజ్యోతి అచ్చంపేట ఆర్సీ ఇన్‌చార్జి రాజు, ఏడీవీటీ ఇన్‌చార్జి వేణుగోపాల్, పాత్రికేయులు ఎండి. ముస్తాక్, మహ్మాద్ సాజిద్, వెంకటస్వామి, పిల్లి కృష్ణయ్య, మహేష్, కొమ్ము మన్నెం, కిరణ్, ఎం.నగేష్, తెలకపల్లి విజయ్‌గౌడ్, తాడూరు రాజుగౌడ్, స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కపిలవాయి రాజు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో :

కల్వకుర్తి పట్టణంలో జరిగిన ముత్యాల ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి సుజాతకు రూ.5వేలు, ద్వితీయ బహుమతి సరితకు రూ.3వేలు, తృతీయ బహుమతి పొందిన జ్యోతి రూ. 2వేల నగదును అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు రూ. 100 చొప్పున ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు.


కల్వకుర్తి: ప్రథమ బహుమతి సాధించిన ముగ్గు

కల్వకుర్తి: ద్వితీయ బహుమతి సాధించిన ముగ్గు


కల్వకుర్తిలో ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డినారాయణరెడ్డి

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్ సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హామ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్ డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హామ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్ రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్ (1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్ డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్ప్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II MODEL PAPER

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish person.

47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.

48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.

49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.

50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing

51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.

52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.

53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.

54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.

55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.

56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.

57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
(D) I couldn't be moved to the hospital by the people and operated on at home.

58. Not a word was spoken by the criminal in self-defence.
(A) The criminal spoke not a word in self-defence
(B) The criminal in self-defence spoke no word.
(C)The criminal did not speak a word in selfdefence.
(D)The criminal spoke in self-defence not a word.

59. They have made a film based on this novel.
(A) A film was based on this novel and made.
(B) A film have been made based on this novel.
(C) A film, based on this novel, has been made.
(D) A film has been based and made on this novel.

60. They must keep their word.
(A) Word must kept.
(B) Word must be kept.
(C) Word must keep.
(D) Word must be kept by one.

Directions (61-85): It the following passage, some of the words have been left out. First read the passage over and try to understand what it

Cloze test 1

India and 25 other countries agreed to the Copenhagen Accord even as other developing countries accepted it as an irreversible decision later. The Accord came out of....(61).... bargaining lasting almost 20 hours among....(62)... .of governments of some of then most....(63)... countries of the world. At....(64)....of the day on Saturday, India....(65)....to have given ground on some....(66)....but blocked intrusion on other red lines. It had become....(67)....within the first week of the ....(68)....that the best even the four emerging and. . . . (69) . . . . economies of the developing world were going to do was to defend the....(70)...economic resource sharing regimes.

61. (A) difficult (B) hard
(C) easy (D) early
62. (A) rulers (B) kings
(C) heads (D) chiefs
63. (A) influential (B) corrupted
(C) useless (D) beautiful
64. (A) middle (B) evening
(C) night (D) end
65. (A) proved (B) appeared
(C) viewed (D) cleared
66. (A) materials (B) thoughts
(C) issues (D) discussions
67. (A) evident (B) ambiguous
(C) vague (D) indecisive
68. (A) accord (B) talks
(C) issues (D) thoughts
69. (A) economic (B) political
(C) powerful (D) praiseworthy
70. (A) expected (B) existing
(C) resultant (D) consequential

Cloze test 2

The inevitable effect of mechanical production is uniformity, and although uniformity may lead to monotony, it need not lack beauty. In fact, modern improvement in popular....(71)....is mainly the result of better design ....(72).... standardised, goods; and the average ....(73)....is buying better designed goods, because those goods are....(74)...., because the problem of taste has been . .. .(75). .. .for him. Good taste is not always....(76)....and most people manage to get,...(77)....without it. It is fortunate, therefore, that so many of the....(78)....of life are now chosen for us by....(79).... Even among luxuries, the margin for....(80)....taste is constantly being reduced.

71. (A) craft (B) technology
(C) ideas (D) taste
72. (A) on (B) of
(C) in (D) for
73. (A) shopper (B) client
(C) man (D) businessmen
74. (A) gaudy (B) accessible
(C) reliable (D) durable
75. (A) tackled (B) simplified
(C) resolved (D) solved
76. (A) genuine (B) laboured
(C) impulsive (D) inborn
77. (A) ahead (B) along
(C) through (D) around
78. (A) amenities (B) comforts
(C) luxuries (D) necessities
79 (A) connoisseurs (B) artists
(C) experts (D) scientists
80. (A) local (B) particular
(C) impersonal (D) personal

Cloze test 3

One of the major causes of the fai lure of...(81)....countries on the economic front istheir....(82)....to evolve a judicious mixture of....(83)....substitution and export promotion. Today, Bambia ....(84)....on imports after its independence 20 years ....(85)....

81. (A) advanced (B) advancing
(C) developed (D) developing
82. (A) handicap (B) disadvantage
(C) inability (D) incapacity
83. (A) import (B) export
(C)scientific (D) invention
84. (A) banked (B) traded
(C) carried (D) expected
85. (A) since (B) ago
(C) earlier (D) back

KEY						
		53. C	60. B	67. A	74. C	81. D
41. D	47. B	54. B	61. A	68. B	75. A	82. C
42. B	48. D	55. D	62. C	69. C	76. D	83. A
43. C	49. C	56. B	63. A	70. B	77. B	84. C
44. C	50. A	57. C	64. D	71. B	78. C	85. B
45. B	51. A	58. A	65. B	72. B	79. C	
46. A	52. A	59. C	66. C	73. A	80. D	

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి స్టడీలో)

అడ్మిషన్స్

జెఎన్‌టియు అనంతపురం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు) అనంతపురం 2017-18 సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- పిహెచ్‌డి, ఎంఫిల్, ఎంఎస్(రీసెర్చ్)

విభాగాలు: ఇంజనీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్
అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా. యుజిసి/సిఎస్ఐఆర్/జెఆర్ఎఫ్/నెట్/స్లెట్/గేట్/జీప్యాట్/ఎంఫిల్ ఉన్నవారికి ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 1
వెబ్‌సైట్: http://jntua.ac.in/

పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా వివిధ పీజీ, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ(మేథ్స్, జువాలజీ).
అర్హత: సంబంధిత విభాగంలో బీఎస్సీ ఉత్తీర్ణత.

- ఎంఎ(ఇంగ్లీష్, తెలుగు, మ్యూజిక్ అండ్ ఉమెన్ స్టడీస్), ఎల్ఎల్ఎం(లా డిగ్రీ ఉండాలి).

అర్హత: ఏదైనా డిగ్రీ. ఎంఎ మ్యూజిక్‌లో చేరాలంటే బిఎ మ్యూజిక్ చేసి ఉండాలి.
పీజీ డిప్లొమా కోర్సులు: ఫ్యామిలీ అండ్ హెల్త్ కౌన్సెలింగ్, ప్రీస్కూల్ ఎడ్యుకేషన్, పబ్లిక్ రిలేషన్స్, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్.
అర్హత: ఏదైనా డిగ్రీ.
డిప్లొమా కోర్సులు: మ్యూజిక్
అర్హత: పదో తరగతితో పాటు మ్యూజిక్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: http://www.spmvv.ac.in/

మహబూబ్‌నగర్

10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోండి

హన్వాడ, జనవరి 6: ప్రభుత్వం సబ్సిడీపై అందించే ట్రాక్టర్ల కోసం ఈనెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి చంద్రమౌళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం సబ్సిడీ, బీసీలకు 50 శాతం సబ్సిడీలతో ట్రాక్టర్లను అందించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

టంకరలో కబడ్డీ పోటీలు

హన్వాడ, జనవరి 6: మండలంలోని టంకర గ్రామంలో 12 నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగుతాయని, విజేతలకు 10వేలు, రన్నర్‌టీమ్‌కు 5వేల బహుమతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 11వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని అందుకు నెహ్రూ యువకేంద్రంలో సంప్రదించాన్నారు.

రూపే కార్డుతో రైతులకు మేలు

▸▸ జిల్లా సహకార బ్యాంకు ప్రోగ్రాం అధికారులు

గండీడ్, జనవరి 6: రూపే కార్డులతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా సహకార బ్యాంకు ప్రోగ్రామ్ అధికారులు హర్షిత్, శిరీషలు అన్నారు. శనివారం గండీడ్ సహకార సంఘంలో రైతులకు రూపే కార్డులపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్డుల ద్వారా రైతులు ఎరువుల కొనుగోలుతో పాటు అవసరం ఉన్న ఏటీఎంలలో డబ్బులు డ్రా చేసుకునేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. గతంలో మాదిరి కాకుండా సహకార బ్యాంకుల్లో ఆన్ లైన్ ద్వారా రైతులకు ఎన్నో సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్డుల ద్వారా రైతు నగదు బదిలీ రహిత అవసరాలను చేసుకునేందుకు వీలు గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ తిరుపతయ్య, సీఈఓ ఆశన్న, కార్యదర్శులు ఖాజా, నర్సింములు, వెంకటయ్య పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి

చిన్నదర్పల్లి, (హన్వాడ), జనవరి 6: వెనుకబడిన ప్రాంతాల్లో అన్ని వసతులు కల్పించి అభివృద్ధి చేపట్టేందుకే టీమాస్ బృందం సామాజిక సర్వే చేపట్టిందని టీమాస్ జిల్లా కన్వీనర్ చంద్రకాంత్ అన్నారు. శనివారం చిన్నదర్పల్లిలోని పలు కాలనీల్లో పర్యటించారు. మురుగునీరు రోడ్లపై పారుతున్న ప్రాంతాలను పరిశీలించారు. దళిత వాడల్లో ఇళ్ల మధ్యనే మురుగునీరు నిలిచి కాలువలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు స్పందించి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాల వాడల్లోనే అభివృద్ధి ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెనుకబడిన వర్గాల వారు 93శాతం ఉంటే వారు నివసించే ప్రాంతాలు గాని ఆయా వర్గాలు గానీ నేటికీ అభివృద్ధి చెందలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా నేటికీ దళితవాడలు ఇంకా వెనుకబడే ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో సామాజిక సర్వే నిర్వహించి టీమాస్ ద్వారా ఆ వాడలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజ్, చెన్నకేశవులు, రవి, తిరుమలయ్య, విష్ణు, భీమమ్మ పాల్గొన్నారు.

తండాలో తాగునీటి గోస

▸▸ పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

గండీడ్, జనవరి 4: మండలంలోని మంగంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని కంకెల్‌కుంట తండాలో కొన్ని నెలల నుంచి తాగునీటి కోసం గిరిజన మహిళలు పడరానిపాట్లు పడాల్సిన పరిస్థితి నెలకొంది. తండాలో ప్రభుత్వం నుంచి వచ్చిన సోలార్ మోటరే వీరికి దిక్కు. దాంట్లో మధ్యాహ్నం మాత్రమే నీళ్లు వస్తాయి. దీంతో కడివెడు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉన్నా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తండాలో సుమారు 300ల వరకు జనాభా ఉంది. తాగునీటి కోసం ఉన్న బోరుమోటరు పాడై నెలలు గడుస్తున్నా మరమ్మతు చేయించడంలో మాత్రం ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని లంబాడాలు పేర్కొంటున్నారు. తాగునీటికి ఇంతటి ఇబ్బంది ఉందని పలుమార్లు ప్రజాప్రతినిధులకు తెలియజేసినా ఫలితం లేదని అన్నారు. దీంతో పాటు వాటర్‌ట్యాంక్ కూడా నిరుపయోగంగా మారిపోయింది. కడివెడు నీటికోసం ఇంటి పనులన్నీ వదులుకొని వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. బోర్ల యజమానులు నీటిని పట్టనివ్వకపోవడంతో తాగునీరు దొరకక అల్లాడుతున్నామని పలు తండాల వాసులు ఆవేదన వెలిబుచ్చారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తండాలో తాగునీటి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



తాగునీటికోసం కుళాయి దగ్గర గంటల తరబడి కూర్చున్న మహిళలు, మరమ్మతు చేయని బోరు (ఇన్ సెట్‌లో)

నెలలు గడిచినా ఎవరూ పట్టించుకోవడంలేదు



తండాలో సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. మా గోస ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఇలాంటి పరిస్థితి ఉంటే మున్ముందు మరెలాంటి పరిస్థితి ఉంటుందోనని అన్నారు.

- మాన్యనాయక్

తండా సమస్యలపై దృష్టి సారించడం లేదు



తండాలో పలు సమస్యలు తాండవిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఓ దిక్కు తాగునీటి గోస మరో పక్క మరుగుదొడ్ల కోసం గుంతలు తీసి వదిలివేయడంతో అవి ప్రమాదకరంగా మారిపోయాయి. సమస్యలను పరిష్కరించేవారు లేకుండా పోయారు.

- ముఖేష్‌నాయక్

కడివెడు నీటికి ఇబ్బందిపడుతున్నాం



కడివెడు నీటిని తెచ్చుకునేందుకు ఇబ్బంది పడుతున్నాం. ఉన్న ఒక్క సోలార్ పంపు ద్వారా వచ్చిన నీటిని గంటల తరబడి నిలబడి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి తెచ్చుకుందామంటే ఆ యజమానులు రానివడంలేదు. తాగేందుకు నీరు లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంటుంది.

- మంగిబాయి

ఇంటర్వ్యూ

అందరి సహకారంతోనే అభివృద్ధి

▸▸ ఎంపీడీఓ నటరాజ్



హన్వాడ, జనవరి6: అందరి సహకారంతోనే మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం ముందుకు సాగిందని ఎంపీడీఓ నటరాజు తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికి ఎలా కృషి చేశారు?

మండలంలోని అందరు సర్పంచ్ లు, ఎంపీటీసీలు సహకరించడం వల్ల మా సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేసి పూర్తి చేశారు.

ఉపాధి పనులు కొనసాగుతున్నాయా..?

ప్రస్తుతం ప్రణాళికలు పూర్తి అయ్యాయి. సంక్రాంతి తరువాత పనులు ప్రారంభవుతాయి. ప్రస్తుతం రైతులు వ్యవసాయ పొలాల్లో కూలీ పనులు చేస్తుండడం వల్ల పనులు జరగడం లేదు.

పంచాయతీ సిబ్బంది తక్కువగా ఉన్నందున ఇబ్బందులున్నాయా?

గ్రామ పంచాయతీ కార్యదర్శులు తక్కువ సంఖ్యలో ఉన్నా పనులు చేయిస్తున్నాను. ఒక్కొక్క కార్యదర్శికి రెండు, మూడు గ్రామాలు కేటాయించి పనులు చేయిస్తున్నాం. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదు.

తాగునీటికి ముందస్తు చర్యలు ఏవైన తీసుకుంటున్నారా..?

మిషన్ భగీరథ పథకం వచ్చాక తాగునీటికి ఎలాంటి ఇబ్బందులుండవు. అన్ని గ్రామాల్లో ఇంటింటి నల్లాలు కూడ జరుగుతున్నాయి. ఇప్పటికే పైపులైన్లు వేయడం పూర్తి అయింది.

మరుగుదొడ్లను నిర్మించి, స్వచ్ఛతను పాటిద్దాం



మరుగుదొడ్డి నిర్మాణానికి మార్కింగ్ ఇస్తున్న ఎంపీటీసీ

హన్వాడ, జనవరి 6: ప్రతి ఇంటి ముందు మరుగుదొడ్డి నిర్మించుకొని స్వచ్ఛతను పాటిద్దామని హన్వాడ ఎంపీటీసీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం హన్వాడలో ఇంటింటికి తిరిగి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురి ఇంటి నిర్మాణం కోసం మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ మండల కేంద్రమైన హన్వాడలో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సొసైటీ డైరెక్టర్ యాదయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతిలో కలింగిరి సాగు

హన్వాడ, జనవరి 6: మండలంలోని దాచకపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు అధునాతన పద్ధతి(మల్చింగ్)లో కలింగిరి పంటను సాగు చేస్తున్నాడు. ఇటీవల ఆయన ఆర్టికల్చర్ అధికారుల సూచనతో మూడు ఎకరాలలో ఆ పంటను సాగు చేశాడు. ఇప్పటికే రెండు లక్షల రూపాయల ఖర్చుతో పంటను సాగుచేసినట్లు రైతు ఆంజనేయులు తెలిపారు. గతంలో బొప్పాయి పంటను కూడా ఆధునిక విధానాలతోనే సాగుచేస్తున్నానని తెలిపారు. అయితే ఆర్టికల్చర్ నుంచి ఎలాంటి సహాయం అందలేదని, అధికారులు త్వరగా సబ్సిడీని అందించాలని రైతు కోరుతున్నారు.



దాచకపల్లిలో అధునాతన పద్ధతిలో పంట సాగు చేస్తున్న దృశ్యం

మక్తల్

లింగంపల్లి ఎంపీటీసీ బరిలో ముగ్గురు అభ్యర్థులు

మక్తల్‌రూరల్, జనవరి 6: మక్తల్ మండలంలోని లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నిక స్థానానికి ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచారు. శనివారం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉండటంతో ఏకగ్రీవం అవుతుందని అనుకున్నప్పటికీ అభ్యర్థులు ససేమిరా అనడంతో ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచారు. చనిపోయిన ఎంపీటీసీ సభ్యుడు లింగన్న భార్య లింగమ్మతో పాటు, లక్ష్మణ్, రాములు బరిలో ఉండగా, లింగమ్మకు బీరువా, రాములుకు ఎయిర్ కండీషనర్, లక్ష్మణ్‌కు గాలిబుడగ గుర్తులు కేటాయించినట్లు రిటర్నింగ్ అధికారి శంకరాచారి తెలిపారు. ఈనెల 11న పోలింగ్, 13న ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

సంక్షిప్తంగా..

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

మక్తల్‌రూరల్, జనవరి 6: మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామం నుంచి ఆత్మకూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్‌తో కలిసి అనుగొండ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి నారాయణపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ కవితకు శనివారం వినతిపత్రం అందించారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

కోస్గి రూరల్, జనవరి 6: కోస్గి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని తోగాపూర్‌లో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. గ్రామంలో ఉన్న మురికికాలువను పార్టీ నాయకులు శుభ్రం చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గందె వెంకటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు బీడిల శ్రీకాంత్, కిరణ్‌కుమార్, గుండుమాల్ భాస్కర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కుంద్రు విజయ్‌కుమార్, తోగాపూర్ గ్రామ అధ్యక్షుడు మారేపల్లి వెంకట్‌రెడ్డి, టీ.హన్మంతు, రమేష్, కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

ఊట్కూర్, జనవరి 6: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు శనివారం మండల కేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద నారాయణపేట-మక్తల్ రహదారిపై ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోవడంతో ఎస్సై నర్సయ్య ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్డుపై బైఠాయించిన నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో సమితి నాయకులు గుడిసె వెంకటయ్యమాదిగ, ఎంఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు జీర్గల్ నాగేష్, తాలుకా నాయకులు జి.నారాయణ, మక్తల్ మండల అధ్యక్షుడు అర్జున్‌రాజ్, జిల్లా నాయకులు కర్రెంఅంజి, వీహెచ్‌పీఎస్ నాయకులు లక్ష్మి, హన్మంతు, నర్సిములు, బాలప్ప, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు'

ఊట్కూర్, జనవరి 6: బడుగు, బలహీనవర్గాల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని టీమాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.సాగర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల భీమరాయుడు ఆలయంలో ఏర్పాటుచేసిన టీమాస్ ఫోరం మండల స్థాయి సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా తెలంగాణలో పాలన కొనసాగుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సమగ్రాభివృద్ధి కోసం టీమాస్ ఫోరం పని చేసుందని తెలిపారు. అనంతరం స్టీరింగ్ కమిటీ సభ్యులు వెంకట్రామ్‌రెడ్డి, హాజమ్మలు మాట్లాడారు. ఆ తర్వాత టీమాస్ ఫోరం మండల కమిటీ చైర్మన్‌గా ఎస్.హాజమ్మ, కన్వీనర్‌గా నారాయణతో పాటు, 23మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. అశోక్, శివప్ప, జములప్ప, మహేందర్ తదితరులున్నారు.

నర్వలో ఇళ్ల కూల్చివేతపై విచారణ

- డీఎల్‌పీఓ ముందు బాధితుల ఆవేదన
- తీవ్రంగా నష్టపోయామని మొర
- ఆదుకోవాలని వేడుకోలు

నర్వ, జనవరి 6: మండల కేంద్రంలో డబుల్ బీటీ రోడ్డు విస్తరణలో భాగంగా అన్ని అనుమతులు ఉన్న తమ ఇళ్లను అక్రమంగా కూల్చివేయడంతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆరోపిస్తు బాధితులు డీఎల్పీఓ రమేష్ ముందు వాపోయారు. బాధితుల పక్షాన ఇటీవల గ్రామ ఎంపీటీసీ సంధ్యఅయ్యన్న భర్త అయ్యన్న మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. వారి ఆదేశానుసారం కలెక్టర్ రొనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు డీఎల్పీఓ రమేష్, సిబ్బంది శనివారం నర్వ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థులు, బాధితులు, సర్పంచ్ స్వాతిలక్ష్మీకాంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. రోడ్డు వెడల్పునకు సంబంధించి పంచాయతీ తరపున తీసుకున్న నిర్ణయాలపై అధికారులు విచారణ నిర్వహిస్తుండగా సర్పంచ్ వర్గం, బాధితులవర్గం సభ్యులు వాదోపవాదాలకు దిగి తోసుకున్నారు. గొడవ పెద్దది కావడంతో పోలీసులు కార్యాలయానికి వచ్చి ఇరువర్గాలను శాంతింపచేశారు. అనంతరం డీఎల్పీఓ, ఆర్‌అండ్‌బీ ఏఈ, పీఓఆర్డీ పాండు, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డిలు గ్రామస్థులతో కలిసి రోడ్డు వెంట కూల్చిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ ఆర్‌అండ్‌బీ ఏఈతో మాట్లాడారు. రోడ్డు వెడల్పునకు సంబంధించి పంచాయతీ తీసుకున్న తీర్మానం, ఇతరత్రా వివరాలను రాత పూర్వకంగా రాసి ఇవ్వాలని సూచించారు. అనంతరం ఇళ్లు కోల్పోయిన బాధితుడు కుర్వ అయలప్ప ఇంటి నుంచి ఎంపీడీఓ కార్యాలయ ప్రహారీ వరకు 12మంది బాధితుల ఇళ్లను డీఎల్పీఓ పరిశీలించి, మాట్లాడారు. ఆ తర్వాత పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించారు. అంతకుముందు బాధితులు తమకు ప్రభుత్వం ద్వారా పరిహారమందించేందుకు చర్యలు తీసుకోవాలని డీఎల్పీఓను కోరారు. సమావేశంలో ఎంపీటీసీ సంధ్యఅయ్యన్న, ఉపసర్పంచ్ సుమిత్రమాసన్నగౌడ్, గ్రామస్థులు, బాధితులు పాల్గొన్నారు.



కూల్చిన ఇళ్లను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ, బాధితులు



నర్వ పంచాయతీ కార్యాలయంలో సమావేశమైన డీఎల్పీఓ, గ్రామస్థులు, బాధితులు

రసాభాసగా గ్రామసభ

మక్తల్‌రూరల్, జనవరి 6: మక్తల్ మండలంలోని కర్ని గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం జరిగిన గ్రామసభ రసాభాసగా మారింది. మూడేళ్ల కాలానికి సంబంధించి జరిగిన నిధుల వినియోగంపై గ్రామస్థులు సర్పంచ్ తోపాటు, పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. మూడేళ్లలో సుమారు రూ.60లక్షల నిధులను సర్పంచ్ దుర్వినియోగం చేశారని గ్రామస్థులు ఆరోపించడంతో పాటు వాటికి సంబంధించిన బిల్లుల లెక్కలు చూపించాలని డిమాండ్ చేయగా అధికారులు మాత్రం ప్రస్తుతానికి బిల్లులు లేవని తేటతెల్లం చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాస్, సర్పంచ్ రాఘవేందర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

హాకా కందుల సంచులు రోడ్డు పాలు

- రవాణాలో రోడ్డు వెంట జారిపడ్డ సంచులు
- స్థానికుల సమాచారంతో సంచులను సేకరించిన సిబ్బంది

ఊట్కూర్, జనవరి 6: రైతుల నుంచి హాకా కొనుగోలు చేసిన కందులు రవాణా చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా లారీలో తరలిస్తున్న కంది సంచులన్ని దాదాపు 4కిలోమీటర్ల వరకు ఒక్కొక్కటి రోడ్డు వెంట జారిపడ్డాయి. వివరాల్లోకి వెళితే ఊట్కూర్ పీఏసీఎస్ కార్యాలయంలో రైతుల నుంచి సేకరించిన కందుల బస్తాలను లారీలో నింపి శుక్రవారం ఉదయం మహబూబ్‌నగర్‌కు తరలించారు. సంచులను సరిగ్గా కట్టకపోవడంతో చెక్‌పోస్టు చేరుకోగానే లారీలోని కంది సంచులన్ని ఒక్కొక్కటిగా రోడ్డు వెంట జారిపడ్డాయి. 50కిలోల బరువు గల దాదాపు 50 సంచులు రోడ్డుపై పడడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. కానిస్టేబుల్ గోపాల్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పీఏసీఎస్ చైర్మన్ వై.నారాయణ్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చి రోడ్డుపై పడి పగిలిపోయిన కందులను తన సిబ్బంది ద్వారా సంచుల్లో వేసి దారి వెంట సేకరించి తీసుకెళ్లారు. అయితే మొత్తం ఎన్ని కందుల సంచులు రోడ్డు వెంట పడిపోయాయనే విషయం విండో అధికారులు నిర్ధారించలేకపోతున్నారు.

'రైతుల డబ్బులు ఖాతాల్లో జమ చేస్తాం'

మక్తల్‌టౌన్, జనవరి 6: మక్తల్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో కందులు అమ్మిన ప్రతి రైతు వద్ద క్వింటాలుకు రూ.30లు తీసుకోవడం జరిగిందని, ఆ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. శనివారం మక్తల్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంది కొనుగోలు కేంద్రంలో రైతులు పంటను విక్రయించినప్పుడు దడవాయికూలీ, చాటకూలీ కోసం క్వింటాలుకు రూ.30లు తీసుకున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. అంతేకాకుండా కంది కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు మూడురోజులకోసారి టోకెన్లు ఇస్తామని, ప్రతి రైతు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఇప్పటివరకు 10క్వింటాళ్ల కందులను హాకా ద్వారా కొనుగోలు చేశామన్నారు. దళారులు ఎవరైనా ఉంటే రైతులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మక్తల్‌టౌన్, జనవరి 6: సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం లయన్స్ క్లబ్ భీమా ఆధ్వర్యంలో క్లబ్ సేవా భవనంలో జోనల్ చైర్మన్ డాక్టర్ శ్రీరామ్, క్లబ్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డిలు ఉపాధ్యాయులు లలిత, సృజన, అరుణ, సీతమ్మ, విద్యావతి, కృష్ణవేణిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు అక్కల సత్యనారాయణ, అనుగొండ శ్రీనివాసులు, కర్నిస్వామి, రవికిరణ్, పాపిరెడ్డి, జైపాల్‌రెడ్డి, డీవీ.చారి, శివరాములు, రమేష్‌రావు, కట్టవెంకటేష్, నాగరాజు, అశోక్, కతలయ్య ఉన్నారు.



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న క్లబ్ జోనల్ చైర్మన్



మక్తల్
వెంకటరమణ : ఎంసీఏ
రాఘవేంద్ర : 2కంట్రీస్
మద్దూర్
సత్యనారాయణ : ఆక్సిజన్
కోస్గి
శ్రీలక్ష్మి : గృహం

'నేటి మహాసభను జయప్రదం చేయండి'

మాగనూర్, జనవరి 6: హైదరాబాద్‌లో నేడు జరిగే రజక సంఘం మహాసభను రజక సంఘం శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు తాయప్ప, బాలప్పలు శనివారం ఒక ప్రకటనలో కోరారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శిక్షణ తరగతులకు వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మాగనూర్, జనవరి 6: నాగార్జునసాగర్‌లో జరిగే రెండ్రోజుల శిక్షణ తరగతులకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు మహాదేవ్, మారెప్ప, కర్రెప్ప, మారుతి తదితరులున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మాగనూర్, జనవరి 6: టీఆర్ఎస్ నాయకుడు, మండలంలోని ప్రెగడబండకు చెందిన పెద్దబాల్‌రెడ్డి కుటుంబసభ్యులను శనివారం ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పరామర్శించారు. బాల్‌రెడ్డి మృతికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, శివరాంరెడ్డి, రాఘవరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.

లంకాలలో సుచరిత పర్యటన

నర్వ, జనవరి 6: మండలంలోని లంకాలలో శనివారం చిట్టెం సుచరిత పర్యటించారు. గ్రామంలో రెండురోజుల క్రితం నిప్పంటించిన హిటాచీని ఆమె పరిశీలించారు. అనంతరం సర్పంచ్ మండ్లచిన్నయ్య నివాసానికి వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సుచరిత వెంట జాగృతి అధ్యక్షుడు విజయ్‌కుమార్, టీఆర్ఎస్ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, జనార్దన్ తదితరులున్నారు.

'సకాలంలో కంతులు చెల్లించాలి'

ఊట్కూర్, జనవరి 6: మహిళా సంఘాల ద్వారా తీసుకున్న అప్పులను సకాలంలో కంతులు చెల్లిస్తే ఎన్ఆర్ఎల్ఎం స్కీం ద్వారా వడ్డీమాఫీ జరుగుతుందని ఏపీజీవీ బ్యాంకు మేనేజర్ రజాక్‌పాష అన్నారు. శనివారం మండలంలోని పెద్దపొర్ల, చిన్నపొర్ల ఎడవెల్లి గ్రామాల్లో మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు కట్టాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, ఐకేపీ ఏపీఎం నర్సిములు, సీసీ హన్మంతు, బుక్ కీపర్ హన్మంతు, బ్యాంకుమిత్ర రాంనరేష్ పాల్గొన్నారు.

నిధులున్నా నిర్లక్ష్యం..

- గడువు దాటినా ముందుకు సాగని పనులు
- అస్తవ్యస్తంగా వాటర్‌షెడ్ పనులు
- రూ.9.53 కోట్లు గ్రౌండింగ్‌కే

వనపర్తి క్రీడావిభాగం, జనవరి 6: వర్షపు నీటిని ఒడిసిపట్టి చుక్క నీరు కూడా వృథా కాకుండా భూగర్భజలాలు పెరిగేందుకు ఉపయోగపడే వాటర్‌షెడ్ పథకాల అమలు పరిస్థితి జిల్లాలో అస్తవ్యస్తంగా తయారైంది. నిధులున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో పనులు గ్రౌండింగ్ కావడం లేదు. దీంతో పేదరైతుల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం చేస్తున్న కృషికి ఫలితాలు రావడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాగా ఉన్న సమయంలో వనపర్తి డివిజన్‌లో వాటర్‌షెడ్ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం 26.45 కోట్లను మంజూరు చేసింది. ఈనిధులతో పండ్లతోటల పెంపకం, చెక్‌డ్యాంలు, ఊటకుంటలు, చిన్న ఊటకుంటలు, ఫాంఫండ్స్, డగౌట్ ఫాంఫండ్స్, రాక్‌ఫిల్ డ్యామ్స్, గల్లీ కంట్రోల్ వర్క్స్, చెక్‌డ్యామ్‌లు నిర్మించాల్సి ఉంది. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులన్నీ పెండింగ్‌లో పడిపోతున్నాయి. అటు ప్రజలకు అవగాహన కూడా తూతూమంత్రంగా కల్పిస్తుండటంతో వాటిని నిర్మించుకోవడానికి రైతులు ముందుకు రావడం లేదు. సదరు రూ. 26.45కోట్ల నిధులు 2009-10 సంవత్సరానికిగాను మంజూరు కాగా 2011లో అంటే రెండు సంవత్సరాల తర్వాత పనులు ప్రారంభించిన అధికారులు నేటి వరకు 9.53కోట్లకే పరిమితం చేశారు. వాటర్‌షెడ్ పథకం కింద వనపర్తి జిల్లాలో మొదటి విడతలో పెద్దమందడి, గోపాల్‌పేట మండలాలను 2వ విడతలో వనపర్తి మండలం, పాన్‌గల్, వీపనగండ్ల, పెబ్బేరు, 3వ విడతలో ఖిల్లాఘనపురం, కొత్తకోట, ఆత్మకూర్, 4వ విడతలో తిరిగి పెద్దమందడి మండలాన్ని ఎంపిక చేసి నిధులు మంజూరు చేశారు.



వనపర్తి మండలం నాచహల్లి గ్రామంలో పర్క్యులేషన్ ట్యాంకు (ఫైల్)

ఏయే మండలానికి ఎన్ని నిధులు..

మొదటి విడతలో పెద్దమందడి, గోపాల్‌పేటలో ఎంపిక కాగా పెద్దమందడి మండలంలో వెల్టూరు గ్రామాన్ని ఎంపిక చేసి వెల్టూర్ ప్రాజెక్టుగా నామకరణం చేశారు. ఈ ప్రాజెక్టు క్రింద పెద్దమందడి, వెల్టూర్, చిన్నమంది, గట్లఖానాపూర్, పాంరెడ్డిపల్లి, దొడగుంటపల్లికు కలిపి 2 కోట్ల10లక్షలు మంజూరైనాయి. కోటి 92లక్షల పనులు పూర్తికాగా 18లక్షల 20వేలు మిగిలాయి.

గోపాల్‌పేటలో...

ఈ మండలంలో చెన్నారం ప్రాజెక్టు క్రింద చెన్నారం, గొల్లపల్లి, తల్పునూర్, చాకలిపల్లి, కేశంపేట గ్రామాలను ఎంపిక చేసి 2కోట్ల 37 లక్షలు మంజూరు చేయగా 2కోట్ల 16లక్షలు ఖర్చు చేశారు. 21 లక్షలు మిగిలిపోయాయి.

వనపర్తి మండలంలో..

కిష్టగిరి ప్రాజెక్టు కింద కిష్టగిరి, సవాయిగూడెం, దత్తాయిపల్లి, నాచహల్లి, శ్రీనివాసపూర్ గ్రామాలకు కలిపి రూ.2కోట్ల 28లక్షలు మంజూరు కాగా కోటి లక్ష ఖర్చు చేశారు. కోటి 26 లక్షలు ఖర్చు చేయలేదు.

పాన్‌గల్ మండలంలో..

కేతేపల్లి ప్రాజెక్టు క్రింది కేతేపల్లి, నిజామాబాద్, తెల్లరాళ్లపల్లి, బొల్లారం, కొర్లకుంట ఎంపిక కాగా రూ.2కోట్ల 98లక్షలతో పనులు చేపట్టాల్సి ఉండగా కేవలం 71లక్షల పనులు మాత్రమే చేసి 2కోట్ల 27 లక్షలు మిగిలించారు.

వీపనగండ్ల మండలంలో..

జట్‌ప్రోల్ ప్రాజెక్టు క్రింద తూంఉకుంట, సింగవరం, గోప్లాపూర్, సంపత్రావ్‌పల్లి, లక్ష్మిపల్లికు రూ.2కోట్ల 92లక్షలు మంజూరు కా గా కేవలం 61లక్షలు మాత్రమే ఖర్చుచేసి 2కో ట్ల31లక్షల పనులు చేయకుండానే మిగిలిపోయాయి.

పెబ్బేరు మండలంలో..

వెంకటాపూర్ ప్రాజెక్టు క్రింద 10 గ్రామాలను ఎంపిక చేశారు. బూడిదపాడు, అయ్యవారిపల్లి, వెంకటాపూర్, శ్రీరంగాపూర్, పాతపల్లి, సూగూర్, నాగసానిపల్లి, నాగరాల, రామేశ్వర్‌పూర్, గుండంపల్లి గ్రామాలలో 2 కోట్ల 85 లక్షల పనులు మాత్రమే చేసి 2 కోట్ల 45 లక్షల పనులను చేయకుండానే పెండింగ్‌లో ఉంచారు.

ఖిల్లాఘనపురంలో...:

ఖిల్లాఘనపురం మండలంలో 6 గ్రామాలను ఎంపిక చేయగా సోలీపూర్ ప్రాజెక్టు క్రింద మానాజీపేట, షాపూర్, సోలీపూర్, ఉప్పరిపల్లి, సూరాయపల్లి ధర్మసా(అనుబంధ గ్రామం)లో 3 కోట్ల9లక్షలు మంజూరు కాగా కోటి30లక్షల పనులు పూర్తిచేశారు. కోటి 79లక్షలు మిగిలాయి.

కొత్తకోట మండలంలో..

ఆరు గ్రామాలను ఎంపిక చేయగా రాయినిపేట ప్రాజెక్టు క్రింద సంకిరెడ్డిపల్లి, అమడబాకుల, వడ్డెవాట, ముమ్మళ్లపల్లి, బూత్కూర్‌లో 2 కోట్ల 4 లక్షలు మంజూరు కాగా 37 లక్షలతో పనులు చేపట్టి కోటి 66 లక్షలు మిగిలించారు.

ఆత్మకూర్ మండలంలో...:

ఈ మండలంలో ఏడు గ్రామాలు ఎంపిక చేయగా అమరచింత ప్రాజెక్టు క్రింద పాంపిరెడ్డిపల్లి, కొంకన్‌వానిపల్లి, అమరచింత, ఆత్మకూర్, ఖానాపూర్, మస్తీపూర్, పిన్నంచెర్ల గ్రామాలలో 2 కోట్ల 98 లక్షలు మంజూరు కాగా 44 లక్షలతో పనులు చేపట్టి 2కోట్ల 54 లక్షలు మిగిలించారు.

నీరు రావడంతో..

పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూర్ మండలాల్లో చెరువుల్లోకి నీరుచేరి భూగర్భజలాలు పెరిగాయి. అక్కడ ఇప్పుడు వాటర్‌షెడ్ ద్వారా భూగర్భజలాలను పెంచే అవసరం లేకుండా పోయింది. మిగతా మండలాల్లో కాస్త ఆలస్యం జరిగి నిధులు వెనక్కి మళ్లీ పోయిన మాట వాస్తవం. గడువు ఉన్న ప్రాజెక్టుల్లో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తాం.

● భాస్కర్, జూనియర్ ఇంజనీర్

[redacted] 'సంక్షిప్త వార్తలు

భవానీ మాతకు లక్ష్మికాసుల హారం



ఆలయ పూజారికి హారం అందిస్తున్న భక్తురాలు

కొత్తకోట, జనవరి 6: మండల కేంద్రంలోని అంబ భవాని ఆలయంలో అమ్మవారికి పట్టణానికి చెందిన పోగాకు శైలజమ్మ శనివారం లక్ష ఆరవై ఐదువేల విలువ గల లక్ష్మికాసుల హారాన్ని అందజేశారు. భవానీ మాతను తమ ఇలవెల్పుగా భావిస్తు సంపదనలో కొంత కేటాయించి 55గ్రాముల బంగారం చేయించినట్లు తెలిపారు. గతంలో కుమారులు 8 లక్షలు, కుతూరు లక్ష 25వేలు, సోదరుని కుతూరు 2లక్షలు విరాళంగా ఇచ్చినట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

ఆత్మకూర్ శివారులో జింక లభ్యం



జింకను ఫారెస్టు అధికారులకు అప్పగిస్తున్న ఎస్సై రాజు

ఆత్మకూర్, జనవరి 6: ఆత్మకూర్ శివారులోని పద్మావతి గార్డెన్ వద్ద శనివారం సాయంత్రం రైతులకు జింక లభ్యమైంది. గార్డెన్ చుట్టు కంచె ఉండడంతో అతి వేగంగా వచ్చిన జింక కంచెకు ఢీ కొనడంతో జింక కొమ్ములు కంచెలో ఇరుక్కుపోయి జింక చిక్కుకుంది. దీంతో గమనించిన చుట్టుపక్కల రైతులు చిక్కుకున్న జింకను కంచెలో నుంచి తీయగా తల వద్ద గాయం కొద్దిపాటి రక్తం రావడంతో హుటాహుటిన ఆత్మకూర్‌లోని పశువైద్య ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించారు. అనంతరం ఆత్మకూర్ ఎస్సై రాజు జిల్లా ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి జింకను స్వాధీన పర్చుకున్నారు.

ఎంపీటీసీ ఎన్నికలలో బరిలో 8మంది అభ్యర్థులు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 6: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఖాళీగా ఉన్న మక్తల్ లింగంపల్లి, నర్వ కన్మనూర్, పాన్ గల్, గోపన్ దిన్నె ఎంపీటీసీల స్థానాల్లో 8మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు జడ్పీ సీఈఓ కొమురయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి ముగ్గురు ఇండిపిండెంట్లు, కన్మనూర్ ఎంపీటీసీకి కాంగ్రెస్, టీఆర్‌ఎస్ ఇండిపిండెంట్ అభ్యర్థులు గోపన్ దిన్నె ఎంపీటీసీకి కాంగ్రెస్, టీఆర్ ఎస్ అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

సుఖ ప్రయాణం కోసమే ఏసీ బస్సులు

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఆర్‌టీసీ ఏసీ బస్సును ప్రారంభిస్తున్న నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే

వనపర్తి టౌన్, జనవరి 06: ప్రయాణికులు ఎలాంటి అలసట లేకుండా క్షేమంగా గమ్యస్థానం చేరేందుకే ఆర్‌టీసీ వారు అన్ని సౌకర్యాలు కలిగిన ఏసీ బస్సులను ప్రవేశపెట్టిందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి ఆర్‌టీసీ డిపోకు మంజూరు చేసిన ఏసీ బస్సుకు ఎమ్మెల్యే చిన్నారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టీసీ బస్సులో ప్రయాణిస్తేనే ప్రజలు క్షేమంగా గమ్యస్థానాలకు వెళ్ళగలుగుతారని అందుకే దూరపు ప్రయాణం ఆర్‌టీసీ బస్సులోనే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ డివిజన్ మేనేజర్ మహేష్ డిపో మేనేజర్ రామయ్య మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ బి. లక్ష్మయ్య, కౌన్సిలర్లు వాకిటి శ్రీధర్, లోక్‌నాథ్‌రెడ్డి, గట్టుయాదవ్, సతీష్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, శ్యామ్, బ్రహ్మంచారి, బాబా, ఆర్‌టీసీ దేవేందర్‌గౌడ్, టీఎంసీ నాయకులు నీలస్వామి, వాహీద్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ మీటింగ్‌లో జర్నలిస్టులకు అనుమతి

- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు
- త్వరలోనే మున్సిపాలిటీకి ఉత్తర్వులు
- కాంగ్రెస్ కౌన్సిలర్లు కట్టా రవికిషన్ రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్

మహబూబ్‌నగర్, జనవరి6: మున్సిపాలిటీలలో జరిగే కౌన్సిల్ సమావేశాలకు జర్నలిస్టులకు అనుమతి లేదంటూ తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది నెలలక్రితం ఉత్తర్వులు జారీచేస్తూ అన్ని మున్సిపాలిటీలకు సర్క్యూలర్ జారీచేసింది. ఈ సర్క్యూలర్ అందుకున్నదే తడవుగా కౌన్సిల్ సమావేశాలకు అనుమతి లేదంటూ మున్సిపాలిటీ పాలకులు, అధికారులు ఆదేశాలు జారీచేశారు. మహబూబ్‌నగర్, నారాయణపేట మున్సిపాలిటీలలో మాత్రం జర్నలిస్టులకు నో ఎంట్రీ బోర్డులు తగలేశారు. మీటింగ్ అంశాలు, తీసుక్న నిర్ణయాలను బ్రీఫింగ్ ఇస్తామని మొదట్లో చెప్పినా ఆ తరువాత బ్రీఫింగ్ కూడా ఇవ్వడంలేదు. చివరకు కౌన్సిల్ సమావేశాలకు సంబంధించిన ఫోటోలు కూడా బయటకు రాకుండా జాగ్రత్తపడుతున్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో జరిగే కౌన్సిల్ సమావేశాలకు జర్నలిస్టులను అనుమతించాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కట్టారవికిషన్ రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్ విలేకరుల సమావేశంలో శనివారం వెల్లడించారు. పత్రికాస్వేచ్ఛను తెలంగాణ ప్రభుత్వం హరిస్తున్నదని, కౌన్సిల్‌లో జరిగే నిర్ణయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉన్నదని, అందుకే తాము హైకోర్టులో పిటిషన్ వేశారు. శుక్రవారం హైకోర్టులో వాదనలు జరిగాయని, అడ్వకేట్ జనరల్ సానుకూలంగా స్పందిస్తూ పిటీషన్ లో మహబూబ్‌నగర్ వరకు కోరినందున మహబూబ్‌నగర్



మాట్లాడుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

మున్సిపాలిటీవరకు అనుమతి ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారన్నారు. తొందరలోనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు మున్సిపాలిటీకి వస్తాయని వచ్చే కౌన్సిల్ సమావేశాలకు జర్నలిస్టులకు అనుమతి ఉంటుందన్నారు. పురపాలిక మంత్రి కేటీఆర్ తీసుకున్న నిర్ణయం సరైనది కాదని, జిల్లాపరిషత్, మండలసభలకు జర్నలిస్టులకు అనుమతి ఇచ్చి మున్సిపాలిటీలకు మాత్రమే అనుమతి ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. జర్నలిస్టులను కౌన్సిల్ సమావేశాలకు అనుమతించవద్దని సీడీఎంఏ నుంచి 27.04.2017న మున్సినపాలిటీకి సర్క్యూలర్ జారీచేసిందని, దీన్ని సవాల్ చే స్తూ హైకోర్టును ఆశ్రయించామన్నారు. సభ్యులందరినీ అన్ని పార్టీలనుంచి టీఆర్‌ఎస్‌లకు చేర్చుకున్నారని, ఇక లోపల ఎలాంటి తీర్మాణాలు చేసినా, నిర్ణయాలు తీసుకున్న బయట ప్రజలకు తెలియనివ్వవద్దనే ఈ రకమైన నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్ఘమన్నారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో జర్నలిస్టులను కౌన్సిల్ సమావేశాలకు అనుమతించాలని త్వరలోనే మరో పిటిషన్ వేస్తామన్నారు.

సంక్షిప్త వార్తలు

తెలంగాణ
గిడ్డంగులకు మొదటి స్థానం

ఆంధ్రజ్యోతి గద్వాల, జనవరి 6: గిడ్డంగుల నిర్వాహణలో దేశంలోనే తెలంగాణకు మొదటి స్థానం దక్కిందని రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ మందుల సామేలు అన్నారు. శనివారం సాయంత్రం గద్వాల జిల్లాలో ఆయన పర్యటించారు. అనంతరం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 8లక్షల మెట్రిక్ టన్నుల గిడ్డంగులను నేడు రెట్టింపు స్థాయికి తీసుకొచ్చామన్నారు. గిడ్డంగుల నిర్వహణలో దేశంలోని 19 రాష్ట్రాల్లో తెలంగాణకు మొదటి స్థానం దక్కిందన్నారు. తెలంగాణలో ఎస్‌డబ్ల్యుసి 3లక్షల టన్నులు, ప్రైవేటులో 4లక్షల టన్నులు, ఎఎంసిలో 18లక్షల టన్నులు, సీడబ్ల్యూసీలో 4లక్షల టన్నులు, ఎఫ్‌సిఐ గోదాముల్లో 4లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన గోదాంలు ఉన్నాయన్నారు. ఆనయ వెంట టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బిఎస్ కేశవ్, గద్వాల ఎంపీపీ సుభాన్, సర్పంచ్ పాల్గొన్నారు.

కారు ఢీ కొని
ముగ్గురికి గాయాలు

బాలానగర్ ,జనవరి 6: బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి చౌరస్తాలో జాతీయ రహదారిపై శనివారం కారు, లారీ ఢీ కొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం నారాయణపేట పట్టణానికి చెందిన జరినా బేగం, నాజీయాబేగం, నాయక్ హైదర్‌లు హైదరాబాద్‌లో తమ బంధువుల ఇంటికి బయలుదేరారు. పెద్దాయపల్లి చౌరస్తాకు రాగానే హైద్రాబాద్ వైపు నుంచి వస్తున్న ఓ లారీ పెద్దాయపల్లి చౌరస్తాలో యూటర్న్ తీసుకొని రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొంది ఈ ప్రమాదంలో కారు ముందు భాగం తీవ్రంగా ధ్వంసమైంది, కారులో ప్రయాణిస్తున్న పై ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. వీరిని పోలీసులు 108 అంబులెన్స్‌లో షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్పై గోపాల్ తెలిపారు.

విద్యార్థిని
చితక బాదిన ఉపాధ్యాయురాలు


విద్యార్థి తలకు గాయమైన దృశ్యం

అమరచింత, జనవరి 6: పట్టణ కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలలోని ఎల్‌కేజీ చదువుతున్న పాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాఘవేంద్ర అనే విద్యార్థిని ఉపాధ్యాయురాలు శ్రావణి పలకతో కొట్టడంతో తలకు తీవ్ర గాయమైంది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం తరగతి గదిలో ఎక్కువగా అల్లరి చేస్తున్నాడని విద్యార్థిని పలకతో కొట్టడంతో తలకు గాయమైందన్నారు. విద్యార్థి తలపై నుంచి రక్తం కారుతున్న పాఠశాల యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. తల్లిదండ్రులు విద్యార్థిని ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు స్పందిస్తూ విద్యార్థిని తీవ్రంగా కొట్టిన టీచర్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం ఎలాంటి కేసు నమోదు కాలేదు.

చుట్టపు చూపు డాక్టర్లు

- స్థానికంగా ఉండని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, ట్యూటర్లు
- 11 గంటల తర్వాత కళాశాలకు..
- మధ్యాహ్నం 2 గంటలకే అద్దె కార్లో హైదరాబాద్‌కు పయనం
- నష్టపోతున్న వైద్య విద్యార్థులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి 6: మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాల ట్యూటర్లు వేళలు పాటించడం లేదు. స్థానికంగా ఉండాల్సి ఉండగా, క్వార్టర్లు లేవని సాకులు చూపి, హైదరాబాద్ నుంచి కాపోకలు సాగిస్తున్నారు. కళాశాలలో మొత్తం 8 డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. అందులో 50 మంది వరకు ఫ్యాకల్టీ ఉన్నారు. దాదాపు 22 మంది వరకు రెగ్యులర్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్‌లు, అసోసియేట్‌లు ఉండగా, మిగతా వారు ట్యూటర్లు ఉన్నారు. వీరంతా హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన వారు. వీరు రోజూ హైదరాబాద్ నుంచి కళాశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. చుట్టపు చూపుగా, విహార యాత్రలకు వచ్చినట్లు వచ్చి వెళ్తున్నారు. ఎంసీఐ నిబంధనల ప్రకారం రోజూ ఉదయం 9:30 గంటల నుంచి 10 గంటలలోపు కళాశాలకు హాజరు కావాలి. కానీ 80 శాతం మంది ఫ్యాకల్టీ 11 గంటలు దాటినా రావడం లేదు. కళాశాలకు వచ్చిన తర్వాత 3 గంటలు అతికష్టం మీద క్లాస్ రూంలలో తూతూమంత్రంగా పాఠాలు బోధించి, తిరిగి 2 గంటలకే పయనమవుతున్నారు. అది కూడా అందరు కలిసి ఓ జైలో కారును మాట్లాడుకొని అందులోనే వెళ్తున్నారు. 2:30 గంటల తర్వాత ఒక్క ఫ్యాకల్టీ కూడా కనిపించడం లేదు. ఆ తర్వాత

స్థానికంగా ఉండని ఫ్యాకల్టీ..

విద్యార్థులు తమ హాస్టల్ గదులకు వెళ్తున్నారు. కళాశాలలో ఉన్న 50 మంది ఫ్యాకల్టీలలో 5 మంది మాత్రమే స్థానికంగా ఉంటున్నారు. ఒకరిద్దరు క్వార్టర్స్‌లలో ఉంటుండగా, మరో ఇద్దరు ఇళ్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. మిగతా వారంతా హైదరాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వాస్తవానికి ఫ్యాకల్టీకి ప్రభుత్వం హెచ్ ఆర్ఏ 10 శాతం ఇస్తుంది. ఈ హెచ్ ఆర్ఏ తీసుకుంటూనే స్థానికంగా ఉండకుండా ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. ఇదే విషయమై కొంతమంది క్వార్టర్లు లేకపోవడంతోనే హైదరాబాద్ నుంచి రాకపోకలు చేస్తున్నామని చెబుతున్నారు. చాలా మంది ప్రొఫెసర్లకు సొంత క్లీనిక్‌లు ఉండడంతో వాటిపైనే మక్కువ చూపుతున్నారని తెలుస్తోంది.

బయోమెట్రిక్‌లో సాంకేతిక లోపాలు..

మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఫ్యాకల్టీ వివరాలను ఎంసీఐ డాష్‌బోర్డులో అనుసంధానం చేసింది. ఇటీవల ఎంసీఐ నుంచి లింకప్ చేస్తూ, బయోమెట్రిక్ యంత్రాలను కూడా ఏర్పాటు చేశారు. కానీ చాలా మంది వీటిని వినియోగించడం లేదు. అదేవిధంగా ఇందులో కొన్ని సాంకేతిక లోపాలు ఉన్నాయి. నెట్‌వర్క్ రావడం లేదు. కొంతమంది ఫొటోలు జనరేట్ కావడం లేదు. ఒక్కరి బయోమెట్రిక్ తీసుకోవడానికి చాలా సమయం తీసుకుంటుంది. ఇదిలా ఉండగా అది ఎంసీఐకి కనెక్ట్ అవుతుందో లేదో సిబ్బందికి కూడా తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ యంత్రాలు పనిచేస్తే ఎంతమంది పని చేస్తున్నారో ఇట్టే తెలిసిపోతుంది.

అస్తవ్యస్తంగా రిజిస్టర్ల నిర్వహణ

రిజిస్టర్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. వాస్తవానికి 9:30 గంటల నుంచి 10 గంటల వరకు ఒక రిజిస్టర్ ఉంటుంది. ఆ తర్వాత లేట్ రిజిస్టర్ ఉంటుంది. కానీ ఆ రిజిస్టర్లను సూపరింటెండెంట్ స్థాయి అధికారి నిర్వహించాల్సి ఉండగా, ఓ అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డు నిర్వహిస్తున్నాడు. అతని వద్ద రిజిస్టర్లు ఉండడంతో ఫ్యాకల్టీ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. తమకు ఇష్టం వచ్చినట్లు రావడం సంతకాలు చేసుకోవడం చేస్తున్నారు. అంతేకాకుండా ఆ సెక్యూరిటీ గార్డుకు కొంత డబ్బులు ముట్టజెప్పి, సంతకాలు పెట్టిస్తున్నారు.

సంతకాలు ఫోర్జరీ

రిజిస్టర్లలో కొందరు ప్రొఫెసర్ల సంతకాలు ఫోర్జరీ అవుతున్నాయి. ప్రధానంగా ఓ విభాగానికి చెందిన హెచ్‌వోడీ కళాశాలకు రాకపోయినా, క్వార్టర్‌లోనే నివాసముంటున్నా ఆ విభాగం ట్యూటర్ సంతకాలు చేస్తుంది. అంతేకాకుండా ఆ ప్రొఫెసర్ నెలల తరబడి సెలవులపై వెళ్లడం, రాకపోయినా వచ్చిన తర్వాత రిజిస్టర్లలో సంతకాలు చేయడం వంటివి చేస్తున్నారు. చాలా మంది ఆలస్యంగా వచ్చినా.. మెయిన్ రిజిస్టర్‌లోనే సంతకాలు చేస్తున్నారే తప్ప, లేట్ రిజిస్టర్‌లో ఇప్పటి వరకు ఒక్కరు కూడా సంతకాలు చేయడం లేదు. లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ గంట కూడా పనిచేయకుండా అటు ప్రభుత్వాన్ని, ఇటు విద్యార్థులను మోసం చేస్తున్నారు. ఫ్యాకల్టీ చుట్టపు చూపు వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. ఫ్యాకల్టీ తమ క్లీనిక్‌లపై చూపిస్తున్న ఆసక్తిని బోధనల్లో చూపించడం లేదు. దీంతో గత ఏడాది మొదటి బ్యాచ్‌లో 6 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. అదే విధంగా కొన్ని డిపార్ట్‌మెంట్లలో ఇంటర్నల్ పరీక్షల్లో ఒకరిద్దరు మినహాయించి అందరూ వెనకబడిపోతున్న పరిస్థితి నెలకొంది. ఇది ఇలాగే కొనసాగితే వైద్య విద్యలో జిల్లాకు చెడ్డపేరు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫ్యాకల్టీ సమయ పాలన, విద్యాబోధనలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం..

ఫ్యాకల్టీ రాకపోకల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. అయితే ఇందుకోసం బయోమెట్రిక్ ఏర్పాటు చేశాం. ఇందులో కొన్ని సాంకేతిక లోపాలు ఉన్నాయి. వాటిపై ఎంసీఐకి ఫిర్యాదు చేశాం. ఈ వారంలో ఆ సమస్య తీరుతుంది. ఇకపై ఇష్టం వచ్చినట్లు రావడం వెళ్లడం కుదరదు. అదేవిధంగా స్థానికంగా ఉండని ఫ్యాకల్టీపై కూడా ఓ నిర్ణయం తీసుకోబోతున్నాం. రిజిస్టర్ల నిర్వహణపై ఇకనుంచి దృష్టి సారిస్తాం. అందులో లోపాలను సరిచేస్తాం. ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

- డా. అశోక్‌రెడ్డి, మెడికల్ కళాశాల డైరెక్టర్

కష్టపడే వారికి ఉజ్వల భవిష్యత్తు

- జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్

గద్వాల టౌన్, జనవరి 6: కష్టపడిన విద్యార్థులకు జీవితంలో ఉజ్వల భవిష్యత్తు తథ్యమని, అందుకు ప్రతి ఒక్కరు కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. ఎస్పీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో 8వ తరగతి జూనియర్ క్యాడెట్లకోసం సామాజిక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అట్టడుగు వర్గానికి చెందిన తానూ సామజిక వివక్షతో పాటు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నానని విద్యార్థులకు వివరించారు. గతంలో పోలిస్తే విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు, సౌకర్యాలను కల్పిస్తున్న నేపథ్యంలో వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతటి పదవినైనా అధిరోహించగలమని, కాని విద్యకు మించిన పదవి ఏదీ లేదన్నారు. ఎస్పీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన అవకాశంతోనే అట్టడుగు వర్గాలు కూడా ఉన్నత స్థానాలను అందుకుంటున్నారన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ జహీరుద్దిన్ , ఉపాధ్యాయులు, పట్టణ ఎస్ఐ శ్రీనివాస్, అటవీ శాఖాధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ బండారి భాస్కర్

టీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం

ఆత్మకూర్, జనవరి 6: ఆత్మకూర్ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం రాత్రి టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. టీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి యువజన విభాగం సమావేశం ఏర్పాటు చేయడంతో టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అడ్డుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఆత్మకూర్ మండల టీఆర్ఎస్ పార్టీకి సమాచారం ఇవ్వకుండా సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. దీంతో ఆత్మకూర్ మండల టీఆర్ఎస్ రాజుల ఆశిరెడ్డి వర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం తన బాధ్యత అని ఆశిరెడ్డి పేర్కొన్నారు. సమాచారం ఇవ్వకుండా పార్టీ వ్యతిరేఖ కార్యకూపాలు చేయడం ఏంటని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ నిలదీశారు.


వాగ్వివాదం చోటు చేసుకున్న దృశ్యం

ఫోన్ బాక్స్‌లో
అమ్మవారి విగ్రహాలు, పాదుకలు


బాక్స్‌లో వచ్చిన విగ్రహం, పాదుకలు

నవాబ్‌పేట , జనవరి 6: ఆన్ లైన్ లో తక్కువ దరకే ఫోన్ ఇస్తామంటూ మాయమాటలు చెప్పి రూ. 4వేలు టోకరా వేసిన ఘటన నవాబ్‌పేట మండల యన్మనగండ్ల గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు శేఖర్ తెలిపిన వివరాల మేరకు తనకు అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మార్కెట్‌లో సామ్ సంగ్ కంపెనీ కొత్త ఆఫర్ వచ్చిందని రూ. 16 వేలు విలువ చేసే కొత్త ఫోన్ రూ. 4వేలకే వినియోగదారులకు ఇస్తున్నామని నమ్మబలికారన్నారు. ఫోన్ ను ఆన్ లైన్ బుక్ చేశానని దీంతో శుక్రవారం ఉదయం పోస్టాఫీస్ ద్వారా ఫోన్ బాక్స్ రావడంతో రూ. 4వేలు చెల్లించి బాక్స్ తెరిచి చేస్తే చిన్నపాటి లక్ష్మిదేవి విగ్రహం, పాదుకలు, శంకుచక్రం కన్పించాయన్నారు. దీంతో పోస్టాఫీస్ కార్యాలయానికి వెళ్లి సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. తామేమి చేయలేమని సిబ్బంది చెప్పడంతో ఈ విషయాన్ని పోలీసులకు తెలిపాడు. అయితే రెండు రోజుల తరువాత అపరిత వ్యక్తులు తిరిగి ఖాతాలో మీ డబ్బు వేస్తామని చెప్పడం గమనార్హం.



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!



సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకొని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

9

7 2

5 7 6

4 6 ? 8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot



l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

పజిల్ పూరించండి : 0
(ఎందుకంటే 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

పొడుపు కథ : పిల్లనగ్రోవి

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యుడు

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



క్రీడల్లో రాణించాలి



మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థినులు

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- క్రీడలపై శిక్షణ ఇచ్చేందుకే క్రీడా అకాడమీలు
- కేజీబీవీ జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

మహబూబ్‌నగర్ క్రీడలు, జనవరి 6: క్రీడల్లో రాణిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలను ప్రోత్సహించేందుకే కేజీబీవీలలో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పరిషత్ మైదానంలో క్రీడా అకాడమీ ఛాంపియన్‌షిప్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. పోటీలలో జిల్లాలోని సీసీకుంట, ధన్వాడ, నవాబ్‌పేట, హన్వాడ, మాగనూర్ కేజీబీవీలలో క్రీడా అకాడమీ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు హాజరయ్యారు. అథ్లెటిక్, బాల్‌త్రో, వర్టికల్ జంప్, స్టాండ్‌జంప్ పోటీలు నిర్వహించారు. పోటీలను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్‌గా నిర్వహించగా, ఆయన వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించి మొదటిస్థానంలో నిలవాలని సూచించారు. డీఈఓ సోమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు క్రీడా నైపుణ్యాలను అలవర్చుకొని జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో బాలుర అకాడమీని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరా రు. అదేవిధంగా, క్రీడలలో రాణించిన వారికి చదువులో ఉద్యోగంలో రెండు శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలని డీవైఎస్ఓ సత్యవాణి కలెక్టర్‌ను కోరారు. ముగింపు కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధా అమర్ హాజరై విజేతలకు బహుమతులు అందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



విద్యార్థుల ఫిట్‌నెస్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

విజేతలు వీరే..

వర్టికల్ జంప్‌లో సంధ్య-నవాబ్‌పేట ప్రథమ, దివ్య-మాగనూర్ ద్వితీయ, పల్లవి-సీసీకుంట తృతీయ బహుమతులు సాధించారు.

స్టాండింగ్ బోర్డు జంప్‌లో బిందు-ధన్వాడ ప్రథమ, భూమిక-ధన్వాడ ద్వితీయ, అంజమ్మ-హన్వాడ తృతీయ బహుమతులు సాధించారు.

మెడిసిన్ బాల్‌లో కవిత-హన్వాడ ప్రథమ, నాగేశ్వరి-ధన్వాడ ద్వితీయ, రేణుక-సీసీకుంట తృతీయ బహుమతులు సాధించారు.

30 మీటర్ల పరుగులో ఫ్లయింగ్ షార్ట్‌లో ఉమాదేవి-హన్వాడ ప్రథమ, జమున-మాగనూర్ ద్వితీయ, స్వాతి-సీసీకుంట తృతీయ బహుమతులు సాధించారు. అదేవిధంగా పలు పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌ఓలు, పీఈటీలు పాల్గొన్నారు.